www.prajanaava.in
Telugu Daily

ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 9014966169

Published from: Hyderabad, Rangareddy, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 189 | శుక్రవారం | 3 జులై, 2026



గన్‌పార్క్ వేదికగా..

కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటల యుద్ధం

అవినీతి, అప్పులపై బహిరంగ చర్చకు సిద్ధమైన మంత్రులు

హరీశ్‌రావు, కేటీఆర్‌ను గన్‌పార్క్‌కు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

- ఒకరిపై ఒకరు విమర్శలు
- గురుకుల టెండర్లు, రాష్ట్ర అప్పులపై పరస్పర సవాళ్లు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై బీజేపీ విమర్శలు
- బిగ్‌బాస్ రియాలిటీ షోను తలపిస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎద్దేవా

ప్రజానావ, హైదరాబాద్

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఆరోపణలు–ప్రత్యారోపణల రాజకీయానికి గురువారం గన్‌పార్క్ వేదికైంది. గురుకులాల టెండర్లలో అవినీతి, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులపై బహిరంగ చర్చకు మంత్రులు గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్దకు చేరుకోగా, అక్కడికి బయల్దేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ చేసిన రూ.2వేల కోట్ల గురుకుల టెండర్ల అవినీతి ఆరోపణలపై చర్చకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ గన్‌పార్క్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, టెండర్ల మొత్తం విలువే రూ.2వేల కోట్లు కాదని, తాము ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో చర్చకు సిద్ధమని, ఇతరులతో కాదని స్పష్టం చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పార్టీ కార్యాలయం నుంచి గన్‌పార్క్‌కు బయల్దేరగా, పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. తాను మంత్రులు పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కుమార్, అజారుద్దీన్‌లకు ఫోన్ చేసినా స్పందించలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వం అవినీతికి పాల్పడకపోతే తనను ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు. అనంతరం కాలినడకన వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. చివర్లో రాష్ట్ర అప్పుల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సవాల్ విసిరిన మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా గన్‌పార్క్‌కు చేరుకున్నారు.

ధైర్యముంటే అసెంబ్లీ నిర్వహించాలి

కేటీఆర్ మాత్రం బీఆర్ఎస్ కార్యాలయంలో మూడు గంటలకు పైగా వేచి చూసినా జూపల్లి రాలేదని, తమ కార్యాలయంలో ప్రత్యేకంగా కుర్చీ, శాలువా కూడా సిద్ధం చేశామని వ్యాఖ్యానించారు. తాను గన్‌పార్క్‌కు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారని, ప్రభుత్వం నిజాలు చెప్పే ధైర్యం ఉంటే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ఇక ఈ వివాదంపై స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్.. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహారం బిగ్‌బాస్ రియాలిటీ షోను తలపిస్తోందని ఎద్దేవా చేశారు. గురుకుల టెండర్లు, రాష్ట్ర అప్పులు, అవినీతి అంశాలపై బహిరంగ చర్చకు బీజేపీ సిద్ధంగా ఉందని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు.

జీ రామ్‌జీపై న్యాయ పోరాటం

ఇది ఫెడరల్ స్ఫూర్తికి.. రాజ్యాంగ భావనకు విరుద్ధం

- పనులు ఆగకుండా అమలు చేస్తూనే.. సుప్రీంలో కొట్లాడుతాం
- ఇకపై టీచర్లకూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్.. పాఠశాలలు, కళాశాలల్లో అమలు
- రాష్ట్రవ్యాప్తంగా 1.5 లక్షల మందికి ప్రయోజనం
- మూసీ తొలి దశ పనులకు రూ.7,345 కోట్ల పాలనా అనుమతులు మంజూరు
- టిమ్స్‌లో 6,278 ఉద్యోగాల భర్తీ
- గిడ్డంగుల నిర్మాణానికి, నవోదయ, కేవీలకు భూముల కేటాయింపు
- కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి పొంగులేటి

ప్రజానావ, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి, విద్యాసంస్థలు, గిడ్డంగుల నిర్మాణం తదితర అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాష్ట్రాలతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా కేంద్ర ప్రభుత్వం జీ రామ్‌జీ చట్టాన్ని అమలు చేయడం ఫెడరల్ స్ఫూర్తికి, రాజ్యాంగ భావనకు విరుద్ధమని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఈ చట్టంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్‌కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం, ఉపాధి హామీ పనులు నిలిచిపోకుండా జూలై 1 నుంచి రాష్ట్రంలో చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. అదే సమయంలో చట్టంలోని నిబంధనలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో పాటు పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రస్తుతం అమలవుతున్న బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇకపై ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికీ విస్తరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.5 లక్షల మంది ప్రయోజనం పొందనున్నారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను మరింత మెరుగుపరచడం,

తరువాయి 2లో..

భారత్-జపాన్ బంధాలకు

కొత్త శక్తి

- మోదీ–తకైచి శిఖరాగ్ర భేటీలో కీలక ఒప్పందాలు
- ఆర్థిక భద్రత, రక్షణ, కృత్రిమ మేధ, ఇంధన రంగాల్లో సహకారం విస్తరణ
- వచ్చే పదేళ్లలో 10 ట్రిలియన్ యెన్‌ల జపాన్ పెట్టుబడుల లక్ష్యం

3

ఇస్రోకు బాంబు బెదిరింపు

- నకిలీ ఈ-మెయిల్‌తో కలకలం
- ఉద్యోగుల తరలింపు, విస్తృత తనిఖీలు
- నకిలీగా తేలడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

2

కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్

- ఉద్యమకారులతో పెట్టుకొని ఏ ప్రభుత్వం బాగుపడలేదు
- హామీలు అమలు చేయాలంటే అరెస్టులు, లాఠీచార్జీలా?
- 250 గజాల స్థలం, పెన్షన్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
- బోడుప్పల్ భూ పోరాటంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

ప్రజానావ, హైదరాబాద్: ఉద్యమకారుల రక్తం చిందించేలా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఉద్యమకారులతో పెట్టుకుని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బాగుపడలేదని, ఇప్పటి ప్రభుత్వం కూడా అదే పరిస్థితిని ఎదుర్కొంటుందని అన్నారు. బోడుప్పల్‌లో నిర్వహించిన భూ పోరాటం సందర్భంగా అరెస్టయిన ఆమె గురువారం సాయంత్రం బొల్లారం పోలీస్ స్టేషన్ నుంచి విడుదలైన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారులకు మద్దతుగా శాంతియుతంగా పోరాటం చేయడానికి వెళ్లిన తనను, మహిళా నాయకులను పోలీసులు ఈడ్చుకుంటూ అమానుషంగా అరెస్టు చేశారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను ఈడ్చుకుంటూ వెళ్లాలని ఏ పోలీసు మాన్యువల్‌లో ఉందో ముఖ్యమంత్రి, మహిళా మంత్రులు, డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాము మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా బలవంతంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్, అమరవీరుల కుటుంబాలకు సహాయం అందిస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినా వాటిని అమలు చేయలేదని మండిపడ్డారు. హామీలు అమలు చేయమంటే పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గ మన్నారు. ఉద్యమకారుల

తరువాయి 2లో..

కల్పిత తీర్పులు అస్సలు సహించం

- ధ్రువీకరణ లేని ఏఐ సమాచారంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన
- ఏఐ వినియోగంపై విధివిధానాల కోసం బార్ కౌన్సిల్‌కు కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశం

3



టెలిగ్రామ్, సిగ్నల్‌కూ కేంద్రం నోటీసులు

- యూజర్‌నేమ్ ఫీచర్‌పై వివరణ కోరిన ఐటీ శాఖ
- మోసాలు, నకిలీ గుర్తింపుల ప్రమాదాలపై ఆందోళన
- ఇతర యాప్‌లపైనా కేంద్రం దృష్టి

3

మెడికల్, ఇంజినీరింగ్ ప్రవేశాల్లో భారీ మార్పులు

- బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీపై కేంద్రం కసరత్తు

3

పనుల నుంచి కార్మికుల తొలగింపు అక్రమం

- బీహార్, యూపీ కార్మికులకు తక్కువ కూలి ఇస్తూ స్థానిక కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్న యజమానులు
- తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారులకు వినతి పత్రాలు

ప్రజానావ, సిరిసిల్ల : ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామంలో సిమెంట్, ఫర్టిలైజర్ షాప్ లలో యజమానులు స్థానిక కార్మికులను తొలగించి బీహార్, యూపీ కార్మికులతో పని చేయించుకోవడం జరుగుతున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆందోళన వ్యక్తం చేశారు. అతి తక్కువ కూలికి గతంలో ఎన్నో ఏండ్ల నుండి పనిచేస్తున్న కార్మికులను యజమానులు తొలగించడం అక్రమమని ఆరోపించారు. ఈ మేరకు వీరిని వెంటనే పనిలోకి తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా హమాలి కార్మికులుగా ఇల్లంతకుంట మండలం పోత్తూరు గ్రామంలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని, అయితే మే డే సందర్భంగా విరాళాల సేకరణకు వెళ్లిన కార్మికులను యజమానులు గతంలో ఇచ్చిన మాదిరిగా ఇవ్వాలని అడిగినందుకు ఇవ్వకుండా వీరిని పనికిరావద్దని అక్రమంగా పనుల నుండి తొలగించినట్లు ఆరోపించారు. వెంటనే కార్మికులను పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తగిన చర్యల కోసం జిల్లా కలెక్టర్ కు, లేబర్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు అజ్జ వేణు, హమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొంపల్లి భూమిరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

మహిళకు పని ఇప్పిస్తామని ఘాతుకం

- మెడలో బంగారం లాక్కుని బావిలో తోసేసి పరార్

ప్రజానావ, కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో అమానుషమైన ఘటన వెలుగుచూసింది. పని ఇప్పిస్తానని నమ్మబలికిన ఒక దుండగుడు ఓ మహిళను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి, ఆమె మెడలోని అర తులం బంగారాన్ని లాక్కున్నాడు. అంతటితో ఆగకుండా తన గుట్టు బయటపడుతుందని భావించి.. ఎలాంటి ఆధారాలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఆమెను పక్కనే ఉన్న ఒక వ్యవసాయ బావిలోకి తోసేసి అక్కడ నుంచి పరారయ్యాడు. బావిలో పడిపోయిన సదరు మహిళ సుమారు 24 గంటల పాటు మృత్యువుతో పోరాడింది. ఉదయం బావి వద్దకు వెళ్లిన యజమాని లోపల నుంచి శబ్దాలు రావడంతో గమనించగా, మహిళ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ కనిపించింది. దీంతో ఆయన వెంటనే స్థానికులకు సమాచారం అందించారు. గ్రామస్థులంతా అక్కడికి చేరుకుని తాళ్లు, మంచం సహాయంతో ఆమెను బావిలో నుంచి సురక్షితంగా బయటకు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలి

- విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపు
- ప్రభుత్వ విద్యా విధానాలపై వామపక్ష విద్యార్థి సంఘాల ఆందోళన

ప్రజానావ, వరంగల్ : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్టేషన్ రోడ్‌లోని బాపూజీ సెమినార్ హాల్‌లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి శరత్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్, ఐసబ్ జిల్లా నాయకులు తాజ్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పైసా గణేష్, పీడీఎస్ జిల్లా నాయకుడు వంశీ తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే కుదించాలనే ఆలోచనను విరమించుకోవాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు అందించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయ పాత్ర, ఇస్కాన్, మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలని సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. జీఓ నెం. 7, 8, 9లను రద్దు చేయాలని అన్నారు. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనా లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి ఆధునిక భవనాలు నిర్మించాలని కోరారు. విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి బడి బస్సులు నడపాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలకు కరెంట్, ఇంటర్నెట్, తాగునీరు, వంటశెడ్డులు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, ర్యాగింగ్, డ్రగ్స్ నిరోధక కమిటీలు, ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలైన 5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఉచిత ల్యాప్‌టాప్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా పుస్తకాలు, యూనిఫామ్, నోట్‌బుక్ విక్రయ కేంద్రాలను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వరప్రసాద్, రమేష్, ప్రశాంత్, సుకుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రిలో వైభవంగా నిత్య కల్యాణం

- ముత్యాల కవచాలతో స్వామివారి దివ్య అలంకరణ
- జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగిన ఆలయ ప్రాంగణం

ప్రజానావ, భద్రాచలం: దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆలయ తలుపులు తెరిచి అర్చక స్వాములు సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, అర్చన, బాలభోగం నివేదన కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం ప్రత్యేక సేవలలో భాగంగా ముత్యాలతో పొదిగిన కవచాలతో స్వామి వారిని అలంకరించి భక్తులకు దివ్య దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఉత్సవమూర్తులను వధూవరులుగా అలంకరించి బేడ మండపం వద్ద వేంచేపు చేసి పుణ్యాహవచనం, యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కన్నుల పండువగా నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి, జై శ్రీరామ్.. జై జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఈఓ దామోదర్ రావు, ఆలయ సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించండి

- విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందించాలి
- సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం

ప్రజానావ, కరీంనగర్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వెంటనే రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందించడంతో పాటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కంపెల్లి అరవింద్, జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాలలు ప్రారంభమైన రోజునే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలకు పైగా గడిచినా విద్యార్థులకు పూర్తిస్థాయిలో యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందకపోవడం వల్ల విద్యాభ్యాసం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈవో పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇప్పటికీ పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను మెరుగుపరిచి గతంలో మాదిరిగానే మహిళా సంఘాల ద్వారా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా భోజన పథకానికి నిధులు పెంచాలని కోరారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజులను నియంత్రించేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి కార్యాలయాలను ముట్టడిస్తూ పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భోగేశ్వర్, గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, సన్నీ, రక్షక్, నాయకులు సాయి, ఉదయ్, మనోజ్, శ్రీశాంత్, అభినవ్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో కాగ్ ఆడిట్ అధికారుల విస్తృత తనిఖీలు

ప్రజానావ, వనపర్తి: వనపర్తి మున్సిపాలిటీలో కాగ్ ఆడిట్ అధికారులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. మున్సిపాలిటీల ఆదాయ వనరులైన ఆస్తి పన్ను, నల్లా పన్ను, వాణిజ్య సముదాయాల అద్దెలు, వివిధ లైసెన్సుల ద్వారా వచ్చే ఆదాయ వివరాలను రికార్డులతో సరిపోల్చుతూ పరిశీలించారు. అలాగే మున్సిపల్ అభివృద్ధి పనులైన రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటుకు ప్రభుత్వం కేటాయించిన నిధులు, మున్సిపల్ సాధారణ నిధుల వినియోగంపై తనిఖీలు చేపట్టారు. టెండర్ ప్రక్రియలు నిబంధనల మేరకు జరిగాయా లేదా, కాంట్రాక్టర్లకు చెల్లించిన బిల్లుల వివరాలు, ఉద్యోగుల హాజరు పట్టికలు, జీతాల చెల్లింపులు తదితర అంశాలను కూడా అధికారులు పరిశీలించారు. తనిఖీల అనంతరం అధికారులు సిద్ధం చేసే సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నారు. ఈ నివేదికల ఆధారంగా నిబంధనలకు విరుద్ధంగా నిధులు వినియోగించినట్లు తేలితే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జీతాల నుంచి రికవరీ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

మున్సిపాలిటీలన్నీ గ్రంథాలయ సెస్ చెల్లించాలి

- గ్రంథాలయ అభివృద్ధికి స్థానిక సంస్థలు సహకరించాలి
- సిబ్బంది కొరత భర్తీకి చర్యలు చేపట్టాలని గ్రంథాలయ సంస్థ తీర్మానం

ప్రజానావ, నల్లగొండ: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు జిల్లా గ్రంథాలయ సంస్థకు సకాలంలో గ్రంథాలయ సెస్ చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్ కోరారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గురువారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలు గ్రంథాలయ సెస్‌ను సకాలంలో చెల్లించడం ద్వారా సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించవచ్చని తెలిపారు. సంస్థ అభివృద్ధి, సిబ్బంది సమస్యలు, గ్రంథాలయాల నిర్వహణ తదితర అంశాలపై సభ్యులతో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంస్థలో ఏడుగురు సిబ్బంది ఉద్యోగ విరమణ పొందడంతో సిబ్బంది కొరత ఏర్పడిందని సభ్యులు పేర్కొన్నారు. ఈ అంశాన్ని పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల దృష్టికి తీసుకెళ్లి ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని తీర్మానించారు. కలెక్టర్ గెజిట్ ప్రకారం ఆరుగురు గ్రంథపాలకులు, ఇద్దరు లైబ్రరీ హెల్పర్ల నియామకానికి ప్రతిపాదనలు పంపేందుకు ఆమోదం తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల శాఖ పనివేళలు, వేతనాల పెంపు అంశాలపై కూడా చర్చించి తీర్మానాలు చేశారు. మొత్తం ఐదు ఎజెండా అంశాలపై కమిటీ సభ్యులు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, విద్యాశాఖ సీఎంఓ కత్తుల రవీందర్, వయోజన విద్య అధికారి దుర్గాప్రసాదరావు, ఏపీఆర్ఓ బీమేశ్, డీపీఓ అధికారి వెంకటేశ్వర్లు, లైబ్రరీ ఇన్‌చార్జి రాజేశ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గూండాగిరికి ప్రభుత్వం భయపడదు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజానావ, హైదరాబాద్ : బీఆర్ఎస్ గూండాగిరికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ బయటపెట్టారని చెప్పారు. అధికారం లోకి వస్తామనే భ్రమతో బీఆర్ఎస్ నేతలు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారు. టెండర్ విలువ కంటే ఎక్కువ అవినీతి ఎలా జరుగుతుంది? ఇలాగే ప్రవర్తిస్తే బీఆర్ఎస్కు ప్రతిపక్ష హోదా డా దక్కదు. ఆ పార్టీ సవాల్‌ను స్వీకరించి మంత్రులు చర్చలకు వెళ్లారు. బీఆర్ఎస్ నేతలే రాకుండా పారిపోయారు. అసెంబ్లీలో డా దీనిపై చర్చకు సిద్ధమే'అని పొంగులేటి అన్నారు.

కవిత అరెస్ట్ దుర్మార్గం

టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొట్టాల యాదగిరి విమర్శ

ప్రజానావ, గజ్వేల్ : తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కొట్టాల యాదగిరి విమర్శించారు. గురువారం గజ్వేల్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమకారుల పక్షాన పోరాడుతున్న కవితను అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమకారులతో పాటు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా ఉద్యమకా రులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం విచారకరమన్నారు. ఉప్పల్‌లో భూ పోరాట కార్యక్రమానికి పిలుపునివ్వగా హాజరైన ఉద్యమకా రులను అరెస్టు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వా నికి హామీలు అమలు చేసే ఉద్దేశం లేదని స్పష్టమైం దన్నారు. ఈ పోరాటం ఇంతటితో ఆగదని, అరెస్టులు ఉద్యమకారులకు కొత్తేమీ కాదని పేర్కొన్నారు. హామీలు అమలు చేయాల్సిన ప్రభుత్వం అరెస్టులకు పాల్పడడం సరైన విధానం కాదని, గజ్వేల్ ప్రాంతానికి చెందిన టీఆర్ఎస్ నాయకుల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు, రాజు, స్వామి, నరేందర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్

(మొదటిపేజీ తరువాయి)

హక్కుల కోసం ప్రారంభించిన పోరాటం హామీలు నెరవేరే వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రక్షణ కాలనీగా నామకరణం బోడుప్పల్‌లో హెచ్ఎండీఏ భూమిలో నిర్వహించిన భూ పోరాటం ఉద్రిక్తతకు దారితీసింది. ఆ భూమిని 'తెలంగాణ ఉద్యమకారుల రక్షణ కాలనీ' గా కవిత నామకరణం చేసి బోర్డాయి ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వేలా ది మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన చేపట్టారు. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసు లు భారీగా మోహరించి వందలాది మందిని అదుపు లోకి తీసుకున్నారు. కవితను అరెస్టు చేసే సమయం లో తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆమె బండరాళ్లపై పడిపోవడంతో పాటు పోలీసు వాహనం డోర్‌కు ఢీకొని గాయపడినట్లు పార్టీ నాయ కులు తెలిపారు. ఉద్యమకారులు, నాయకులు, జర్నలిస్టులపై లాఠీచార్జి చేసి పలువురిని గాయప రిచారని ఆరోపించారు. అనంతరం కవితను బొల్లా రం పోలీస్ స్టేషన్‌కు తరలించగా, ఆమె విడుదల కోసం తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భూ పోరాటాన్ని భగ్నం చేసేందుకు ముందురోజు రాత్రి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకా రులు, పార్టీ శ్రేణులను పోలీసులు నిర్బంధించి నప్పటికీ వేలాది మంది బోడుప్పల్‌కు చేరుకుని నిరసన లో పాల్గొన్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎన్ని నిర్బంధాలు చేసినా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమయ్యే వరకు పోరాటం ఆగదని కవిత స్పష్టం చేశారు.

ఇస్రో ప్రధాన కార్యాలయానికి బాంబు బెదిరింపు

బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రధాన కార్యాలయానికి గురువారం బాంబు బెదిరింపు ఈ-మెయిల్ రావడంతో తీవ్ర కలకలం రేగింది. అప్రమత్తమైన పోలీసులు బాంబు నిర్వీర్య దళం (బీడీడీఎస్), డాగ్ స్క్వాడ్‌తో కలిసి కార్యాలయాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. న్యూ బీఈఎల్ రోడ్డులోని ఇస్రో ప్రధా న కార్యాలయ అధికారిక ఈ-మెయిల్‌కు బాంబు పేల్చనున్నట్లు గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు సందేశం వచ్చినట్లు పోలీసులు తెలిపారు. అప్రమ త్తమైన అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఉద్యోగు లందరినీ భవనం నుంచి సురక్షితంగా బయటకు తరలించారు. అనంతరం భవనం మొత్తం విస్తృతంగా తనిఖీ చేయగా ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదు. దీంతో ఈ బెదిరింపు బూటకమని పోలీసులు నిర్ధారించారు. ఇస్రో పరిపాలనాధికారి ఫిర్యాదు మేరకు సంజయ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బెదిరింపు ఈ-మెయిల్ పంపిన ఈ-మెయిల్ ఐడీ, దాని మూలా లను గుర్తించే దిశగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

జీ రామ్‌జీపై న్యాయ పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

పర్యవేక్షణలో బాధ్యత పెంచడమే ఈ నిర్ణయం ఉద్దేశమని ప్రభుత్వం తెలిపింది. సనత్‌నగర్, ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ ఆస్పత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్య సేవలను బలోపేతం చేసేందుకు మొత్తం 6,278 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. ఇందులో 1,494 రెగ్యులర్, 549 కాంట్రాక్ట్, 4,235 ఔట్‌సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. ఈ ఆస్పత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేసి, అవసరమైన వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్‌వోసీలు జారీ చేయాలని కూడా నిర్ణయించారు.

మూసీ తొలి దశ పనులకు రూ.7,345.12 కోట్లు

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు తొలి దశ పనులకు రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. తొలి దశలో హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ పరివాహక ప్రాంతాల నుంచి బాపూఘాట్ వరకు 21 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ప్రాజెక్టు అమలు కోసం 147 కొత్త పోస్టులు సృష్టించడంతో పాటు అవసర మైన సిబ్బందిని ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకునేందుకు కూడా ఆమోదం తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంటలో 50 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్‌లో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్ ధర ప్రకారం కేటాయించాలని నిర్ణయించారు. ఈ భూముల్లో నిత్యావసర వస్తువుల గిడ్డంగులు నిర్మించనున్నారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లి గ్రామంలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాల ప్రభుత్వ భూమిని జవ హర్ నవోద య విద్యాలయాల ఏర్పాటుకు కేటాయించారు. జగి త్యాల జిల్లా చల్‌గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాల యం నిర్మాణానికి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కూడా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

యూజర్ నేమ్ ఫీచర్ ఇంకా అందుబాటులోకి తీసుకురాలేదు

- దశలవారీగా తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నాం
- యూజర్ నేమ్ ఉన్నా ఫోన్ నంబర్ తప్పనిసరి
- కేంద్రం అభ్యంతరాలకు వాట్సాప్ సమాధానం

న్యూఢిల్లీ : వాట్సాప్‌లో ప్రవేశపెట్టబోతున్న యూజర్ నేమ్ ఫీచర్‌పై ంద్ర ప్రభుత్వం వ్యక్తం చేసిన ఆందోళనల నేపథ్యంలో మెటా సంస్థకు చెందిన వాట్సాప్ కీలక వివరణ ఇచ్చింది. ప్రస్తుతం యూజర్ నేమ్ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురాలేదని, వినియోగదారులు తమకు నచ్చిన యూజర్ నేమ్‌ను ముందస్తుగా రిజర్వ్ చేసుకునే అవకాశం మాత్రమే కల్పించామని స్పష్టం చేసింది. ఈ ఫీచర్‌ను ఈ ఏడాది చివర్లో దశలవారీగా అమలు చేస్తామని వెల్లడించింది. యూజర్ నేమ్ ఫీచర్‌తో వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను వెల్లడించకుండా కొత్త వ్యక్తులు, గ్రూపులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ ఫీచర్‌తో గోప్యత, భద్రత, నకిలీ ఖాతాలు, మోసాలు వంటి అంశాలపై వస్తున్న సందేహాలకు ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చింది. యూజర్ నేమ్‌ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సృష్టించాల్సిన అవసరం లేదని వాట్సాప్ తెలిపింది. ఇది పూర్తిగా వారి ఇష్టమని పేర్కొంది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్‌లో ఇప్పటి ఉన్న యూజర్ నేమ్‌లు ఆయా ఖాతాదారుల కోసం రిజర్వ్ చేయబడతాయని వాట్సాప్ తెలిపింది. అలాగే ప్రముఖులు, ప్రభుత్వ సంస్థలు, సెలబ్రిటీలు, మెటా వెరిఫైడ్ ఖాతాలకు సంబంధించిన పేర్లు, వాటి వేరియేషన్లు డా దుర్వినియోగానికి గురి కాకుండా రక్షిస్తామని పేర్కొంది. ఒకవేళ సాధారణ పేరు ఇప్పటి మరొకరు తీసుకున్నట్లయితే, ప్రత్యామ్నాయ యూజర్ నేమ్‌లను సూచించే జనరేటర్‌ను ఉపయోగించుకోవచ్చని తెలిపింది. తన యూజర్ నేమ్‌కు దగ్గరగా మరో వ్యక్తి పేరు సృష్టించి మోసాలకు పాల్పడితే ఎలా అనే ప్రశ్నకు వాట్సాప్ స్పందించింది. యూజర్ నేమ్‌లను సెర్చ్ చేసే అవకాశం ఉండదని స్పష్టం చేసింది. యూజర్ నేమ్ ఆధారంగా సందేశాలు పంపే ఫీచర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత, కొత్త వ్యక్తి నుంచి మెసేజ్ వస్తే అతని దేశం, ఖాతా వివరాలు, భద్రతా హెచ్చరికలు చూపిస్తామని తెలిపింది. ఇప్పటి ఉన్న బ్లాక్, రిపోర్ట్ వంటి భద్రతా చర్యలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొంది. యూజర్ నేమ్‌తో పాటు 'యూజర్ నేమ్ కీ' అనే అదనపు భద్రతా వ్యవస్థను కూడా ప్రవేశపెడుతున్నట్లు వాట్సాప్ వెల్లడించింది. దీన్ని యాక్టివేట్ చేసుకుంటే, అవతలి వ్యక్తికి యూజర్ నేమ్‌తో పాటు కీ డా తెలిసి ఉండాల్సి ఉంటుంది. అవసరమైతే ఈ కీని ఎప్పుడైనా మార్చుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. ఫేస్బుక్ లేదా ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న అదే యూజర్ నేమ్‌ను వాట్సాప్‌లో కూడా ఉపయో గించాలనుకునే వారు ముందుగా ఆ ఖాతాలను లింక్ చేసి యాజమాన్యాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం కావాలంటే ఆ ఖాతాలను అన్‌లింక్ చేసుకునే అవకాశం డా ఉంటుందని వెల్లడించింది. యూజర్ నేమ్ ఫీచర్ అమలుతో నకిలీ గుర్తింపులు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆర్థిక మోసాలు పెరిగే అవకాశం ఉందని ంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వ అధికారులు, ఆర్థిక సంస్థలు, ప్రజాప్రతినిధుల పేర్లతో పోలిన యూజర్ నేమ్‌లను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని పేర్కొంటూ ప్రభుత్వంతో సంప్రదింపులు పూర్తయ్యే వరకు ఈ ఫీచర్‌ను అమలు చేయొద్దని వాట్సాప్‌ను ఆదేశించింది. అలాగే ఫీచర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, భద్రతా చర్యలపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని నోటీసు జారీ చేసింది. దీనిపై స్పందించిన వాట్సాప్ ప్రతినిధి ప్రస్తుతం యూజర్ నేమ్‌లను రిజర్వ్ చేసుకునే అవకాశం మాత్రమే కల్పించామని, యూజర్ నేమ్ ఆధారంగా మెసేజింగ్ సేవ ఇంకా ప్రారంభం కాలేదని స్పష్టం చేశారు. ప్రముఖులు, ప్రభుత్వ సంస్థలు, సెలబ్రిటీలు, మెటా ఖాతాలకు సంబంధించిన యూజర్ నేమ్‌లను వారి అసలు యజమానుల కోసమే రిజర్వ్ చేసినట్లు తెలిపారు. అలాగే యూజర్ నేమ్‌ను కచ్చితంగా తెలుసుకోవాల్సిన విధానం, యూజర్ నేమ్ కీ, అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపు, మోసాల నివారణ వంటి పలు భద్రతా చర్యలను అమలు చేస్తున్నట్లు వివరించారు. వాట్సాప్‌ను ఉపయోగించడానికి మొబైల్ నంబర్ తప్పనిసరిగా కొనసాగుతుంద ని డా స్పష్టం చేశారు.

చర్చకు మంత్రులు సిద్ధం

బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గారు

- మంత్రులకు దమ్ము, ధైర్యం ఉంది
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్
- గురుకులాల అంశంపై ఎలాంటి చర్చకైనా కాంగ్రెస్ సిద్ధం

ప్రజానావ, హైదరాబాద్ : కాంగ్రెస్ మంత్రులకు దమ్ము, ధైర్యం ఉందని, అందుకే వారు బహిరంగ చర్చకు ముందుకు వచ్చారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా పనిచేస్తోందని తెలిపారు. ఎలాంటి తప్పు చేయలేదనే నమ్మకంతోనే ప్రజల ముందుకు వచ్చి మంత్రులు చర్చకు సిద్ధమయ్యారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా హరీశ్‌రావు అండ్ కో చర్చకు రావాలని కోరినా వారు తప్పించుకుంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి విమర్శలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గురుకులాలపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు మంత్రులు ముందుకొచ్చారని పేర్కొన్నారు. గురుకులాల నిర్వహణ, అవినీతి ఆరోపణల అంశంపై రాష్ట్ర రాజకీయాల్లో వేడి మరింత పెరిగిందని, ఈ నేపథ్యం లో కాంగ్రెస్‌కి చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహ్మద్ అజారుద్దీన్ బహిరంగ చర్చకు సిద్ధమయ్యారని తెలిపారు. బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పలు అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు ప్రకటించినట్లు చెప్పారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులు ముందుగా అసెంబ్లీకి వెళ్లి అనంతరం గన్‌పార్క్‌కు చేరుకుని తమ సన్నద్ధతను ప్రకటించారని తెలిపారు. గురుకులాల వ్యవహారంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, అవినీతి ఆరోపణలపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధమేనని మంత్రులు స్పష్టం చేసినట్లు దానం నాగేందర్ పేర్కొన్నారు.

గంజాయి స్మగ్లర్ల కొత్త ఎత్తులు

- స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లలో గంజాయి
- హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్‌లో గుర్తింపు
- వివరాలు వెల్లడించిన నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

ప్రజానావ, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. రైళ్లు, విమానాల ద్వారా వచ్చిన స్పీడ్ పోస్ట్ పార్సిళ్లకు స్కానింగ్ లేకపోవడంతో సరఫరా సులభమైందన్నారు. దీంతో ఇక పోస్టల్ పార్సిళ్లకు తప్పనిసరి స్కానింగ్ అమలు చేయాలని ంద్ర శాఖలకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఎస్ఆర్ నగర్, గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్సిల్‌పై అనుమానం కలిగి దర్యాప్తు చేశామని.. హైదరాబాద్‌కు వచ్చిన 2 పార్సిల్స్ ఫ్లైట్‌లోనే వచ్చాయన్నారు. నగరంలోని అన్ని కొరియర్ సంస్థలకు ప్రతి పార్సిల్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తాన్నారు. అనుమానాస్పద పార్సిళ్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు, గుడిమల్కాపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండిట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు. ఊరిలో చాలా మందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. స్పీడ్ పోస్ట్, కొరియర్ సేవల ద్వారా 21 రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు సహా పలు నగరాలకు గంజాయి సరఫరా చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు. పార్సిళ్లలో మందులు ఉన్నట్లు తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి పోస్టల్ అధికారులను మోసగిస్తున్నారని.. ఇస్రీ బజార్, ఫుర్సో పోస్టాఫీసుల నుంచి స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లు బుక్ చేసినట్లు గుర్తించామన్నారు. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ఆర్డర్లు తీసుకుని జఖవ ద్వారా నగదు లావాదేవీలు జరిగేవన్నారు. రోజుకు 80 –100 ఆర్డర్లు వస్తుండగా.. అందులో 8 నుంచి 10 వరకు స్పీడ్ పోస్ట్ పార్సిళ్ల ద్వారా గంజాయి పంపిణీ చేస్తున్నారన్నారు. ఒక్కో పార్సిల్‌లో 50 – 250 గ్రాముల గంజాయి ఉంచుతూ డెలివరీ చేస్తున్నారని.. ఒక్కో ప్యాకెట్ రూ.1,500 నుంచి రూ.8,000 వర విక్రయిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు రూ.1 లక్ష ఆదాయం లభించగా.. నెలకు రూ.30 లక్షల నుంచి రూ.35 లక్షలు, ఏడాదికి రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల టర్నోవర్ ఉందన్నా రు. సరఫరాదారులు, కస్టమర్స్ మధ్య కోడ్స్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ జరుగుతుందని తెలిపారు. వాట్సాప్ లో వివిధ కోడ్స్ ద్వారా కస్టమర్స్ గంజాయి ఆర్డర్ చేస్తున్నారని అన్నారు. వచ్చిన డబ్బుతో నిందితులు బంగారం, లగ్జరీ వాహనాలు కొనుగోలు చేశారని సీపీ వెల్లడించారు. నిందితులు పలు బ్యాంక్ ఖాతాలు, ఐడీలతో మనీలాండరింగ్ చేసినట్లు గుర్తించామన్నారు.

14 సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ

కొత్తగా పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీల నియామకం

ప్రజానావ, హైదరాబాద్ : కరీంనగర్, వరంగల్, వికారాబాద్ జిల్లాల పరిధిలోని 14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా సంఘాల పాత పాలక వర్గాల స్థానంలో కొత్త పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నూతన కమిటీల పదవీకాలం ఆరు నెలలు లేదా సహకార సంఘాల తదుపరి ఎన్నికలు జరిగే వర కొనసాగుతుందని స్పష్టం చేసింది. సంఘాల పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా, వారి సేవలకు ఎక్కడా అంతరాయం ఏర్పడకుండా ఉండేందు ప్రభుత్వం ఈ తాత్కాలిక ఏర్పాట్లు చేసింది. పీఏసీఎస్ల పూర్తి స్థాయి పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ నూతన పర్సన్–ఇన్–చార్జ్ కమిటీలు బాధ్యతల్లో ఉంటాయి. ఈ నేపథ్యంలోనే సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి, పారదర్శకతను పెంచడానికి వీలుగా పాత కమిటీలను రద్దు చేస్తూ కొత్త కమిటీలను నియమించారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడిన వెంటనే ఈ 14 సంఘాల నూతన పర్సన్–ఇన్–చార్జ్ కమిటీలు బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి.

విద్యుత్ బొగ్గు బకాయిలు వెంటనే చెల్లించాలి

- 12వ జేబీసీసీఐ–XII కమిటీ ఏర్పాటుకు తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలి
- బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య డిమాండ్

ప్రజానావ, రామగుండం: సింగరేణి సంస్థకు ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థల నుంచి రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలు సుమారు రూ.56 వేల కోట్లు తక్షణమే చెల్లించాలని, అలాగే 12వ వేతన జేబీసీసీఐ –XII కమిటీ ఏర్పాటుకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ ఆధ్వర్యంలో జీడీకే–1 గని కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి గని మేనేజర్ సుధీర్ కుమార్ జక్కులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ 12వ వేజ్ బోర్డ్ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలలో జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. దీనికి నిరసనగా బీఎంఎస్ నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యాలు స్పందించి నోటిఫికేషన్ జారీ చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలు సింగరేణికి చెల్లించాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ బకాయిల ప్రభావం సంస్థ ఆర్థిక పరిస్థితిపై తీవ్రంగా పడటమే కాకుండా భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలు, ఆధునికీకరణ కార్యక్రమా లు, కార్మికుల ఉద్యోగ భద్రతపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. భారీ యంత్రాల కొనుగోలు, వినియోగంలో ఉన్న పరికరా ల మరమ్మతులు, ఆధునిక సాంకేతిక పరికరాల సమీకరణ వంటి కీలక కార్యక్రమాలు నిధుల కొరతతో ప్రభావితమవుతున్నాయని తెలిపారు. గతంలో నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని, 12వ వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటుకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని మరోసారి డిమాండ్ చేశారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షుల అధ్యక్షతన, చెన్న సతీష్ పిట్ కార్యదర్శి నిర్వహణలో జరిగిన సమావే శంలో యతిపతి సారంగపాణి సీనియర్ ఉపాధ్యక్షు లు, మేడ రామ్మూర్తి ఏరియా కార్యదర్శి, సాయవేణి సతీష్ సెంట్రల్ ట్రెజరర్, గంగిశెట్టి నరసింహులు ఏరియా ట్రెజరర్, పింగిలి అజయ్ కుమార్, పుప్పాల నాగేంద్రప్రసాద్, ఎల్లావుల కోటయ్య, ఎం. ఎల్లయ్య, గోనె రామమూర్తి తదితరులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం

- మాజీ డీజీపీలకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల తొలగింపు
- అలాగే భారీగా భద్రత డా తగ్గిస్తూ ఆదేశాలు

ప్రజానావ, హైదరాబాద్ : తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్ట్‌లలో ఉన్న పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో మాజీ పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగించనున్నారు. 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతోపాటు ప్రస్తుత అధికారులకు బుల్లెట్ వాహనాలు తీసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏ ఖాన్, ఏ మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మ, పూర్ణచందర్రావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ ఛంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డీటి నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తా. ఇంటెలిజెన్స్ చీఫ్ విజయకుమార్ మొదలైన అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధికారులతో పాటు ప్రస్తుత అధికారులకు డా ఈ నిర్ణయం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ లకు బులెట్ ప్రూఫ్ వాహనాలను తీసివేశారు. మాజీ డీజీపీలకు ఉన్న ఎస్కార్ట్ వాహనాలను సైతం తీసివేసింది పోలీస్ శాఖ.పలువురు రాజకీయ నేతలతో పాటు పోలీసు అధికారులకు ఉన్న గన్ మెన్‌ల సంఖ్య తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చాలావరకు వన్ ప్లస్ వన్ గన్ మెన్ ల పరిమితం చేసింది. నక్సల్స్ ప్రభావం పూర్తిగా తొలగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదా కానుంది.

రైల్వే బ్రిడ్జి పనుల పూర్తికి చర్యలు

- 70 శాతం పనులు పూర్తయ్యాయి
- ఎమ్మెల్యే పాయల్ శంకర్
- వర్షాలతో ఆలస్యం అయినావేగంగా పూర్తి చేస్తాం

ప్రజానావ, ఆదిలాబాద్ : ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. గురువారం ఆయన అధికారులతో కలిసి వంతెన నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనుల వేగవంతమైన పూర్తి కోసం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ఇప్పటికే సుమారు 70 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వర్షాకాలం కారణంగా పనుల్లో కొంత ఇబ్బంది ఏర్పడుతోందని, అయినప్పటికీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. భూసేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపులు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. వర్షాల కారణంగా ప్రజలకు తాత్కాలిక అసౌకర్యం కలిగే అవకాశం ఉన్నప్పటికీ, పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని స్పష్టం చేశారు. ప్రజలు కొంతకాలం సహనంతో సహకరించాలని ఆయన కోరారు.

నకిలీ వీసాలతో మస్కట్‌కు వెళ్లే ప్రయత్నం

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 20మంది మహిళల అరెస్ట్

ప్రజానావ, హైదరాబాద్ : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 20 మంది మహిళా ప్రయాణికులను ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. మస్కట్‌కు వెళ్లేందుకు వచ్చిన వీరి వద్ద నకిలీ వీసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గురువారం 20 మంది మహిళలు ఎయిర్‌పోర్టుకు వచ్చారు. వీరంతా ఒమాన్ ఎయిర్‌లైన్స్ విమానంలో మస్కట్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ 20 మంది మహిళలను ఎయిర్‌పోర్ట్‌లో ఇమ్మిగ్రేషన్ అధికారులు చెకింగ్ చేశారు. దీంతో అసలు విషయం బయటపడింది. మహిళల దగ్గర నకిలీ వీసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే 20 మందిని ఇమ్మిగ్రేషన్ ఆధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఎయిర్‌పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులకు అప్పగించారు. దీంతో 20 మంది మహిళా ప్రయాణికులను ఔట్‌పోస్ట్ పోలీసులు విచారిస్తున్నారు. నకిలీ వీసాలు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎవరు ఇచ్చారు అనేదానిపై ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు విషయంలో కినుక

కేబినేట్ భేటీకి కొండా సురేఖ గైర్హాజరు

ప్రజానావ, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర కేబినేట్ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గైర్హాజరు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశానికి ఆమె రాకపోవడంపై సచివాలయ వర్గాలతో పాటు రాజకీయంగానూ పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. సురేఖ తన విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చినప్పటికీ, గురువారం జరిగిన బినెట్ భేటీకి రాకపోవడం వెనుక బలమైన కారణాలే ఉండి ఉంటాయని అంతా భావిస్తున్నారు. ప్రధానంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయ బోర్డు ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన వ్యవహారమే మంత్రి కొండా సురేఖ అసంతృప్తికి కారణమనే ప్రచారం జోరుగా సాగుతోంది. తన శాఖకు సంబంధించిన అత్యంత కీలకమైన ఈ బోర్డు ఏర్పాటు విషయంలో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న తన అభిప్రాయాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదనే భావనతో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో తీవ్ర అలక పూనిన కారణంగానే కొండా సురేఖ ఉద్దేశపూర్వకంగానే ఇవాల్టి బినెట్ సమావేశానికి దూరంగా ఉన్నారని సచివాలయ వర్గాల్లో గట్టిగా చర్చ నడుస్తోంది.

కళ్లు చెదిరే ఆస్తులు.. బంగారం, వెండి, నగదు

- ఓ డీఎస్పీ అక్రమాస్తుల విలువ 200 కోట్ల పైమాటే
- డీఎస్పీ భీమిరెడ్డి నివాసాల్లో ఏసీబీ సోదాలు
- అక్రమాస్తుల కేసులో అరెస్ట్

ప్రజానావ, హైదరాబాద్ : ఆదాయానికి మించిన ఆస్తుల సులో డీఎస్పీ సంకిరెడ్డి భీవ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసింది. పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ (పీసీఎస్) విభాగంలో పనిచేస్తున్న భీవ్‌రెడ్డి.. అక్రమంగా ఆస్తులు డబెట్టారనే ఆరోపణలతో గురువారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగించారు. నార్సింగిలో ఆయన ఇల్లు సహా రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కళ్లచెదిరే రీతిలో ఆస్తులను ఏసీబీ గుర్తించింది. విల్లా, ఇళ్లు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్లు, ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ భీవ్‌రెడ్డికి వ్యవసాయ భూములు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఆయన ఇంట్లో భారీ స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలు, సుమారు రూ.43.06 లక్షల నగదు, దాదాపు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, 23 విదేశీ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని వెస్పెల్లా మెడోస్లో విల్లా, టెలికాంనగర్‌లో జీప్లస్2 పెంట్‌హౌస్తో ఇల్లు, ఒక ప్లాట్, గచ్చిబౌలిలో ఒక ప్లాట్, మణికొండలో 500 గజాల 5 కమర్షియల్ కాంప్లెక్స్‌లో వాటా, 3,000 చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్లను గుర్తించారు. తెల్లాపూర్‌లో రెండు ప్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. కర్ణాటకలో పెద్ద ఎత్తున వ్యవసాయ భూములు ఉన్నట్లు గుర్తించారు. వేర్వేరు చోట్ల దాదాపు 45 ఎకరాలు ఉన్నట్లు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ కామినేని ఆస్పత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 గజాల ప్లాట్, పటాన్‌చెరులో మరో 200 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 1,000 గజాల స్థలం, 2 ఎకరాల వ్యవసాయ భూమి, శ్రీరాఘవేంద్ర రాక్‌శాండ్ మినరల్స్‌లో రూ.75 లక్షల పెట్టుబడి, వికారాబాద్ జిల్లాలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. డీఎస్పీ బ్యాంకు ఖాతాల్లో రూ.19.91 లక్షల నిల్వలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు తేల్చారు. ఆయనపై అక్రమాస్తుల కేసు నమోదు చేశారు. ఆయన తన చట్టబద్ధమైన ఆదాయ వనరులకు మించి అవినీతి, అక్రమ మార్గాల ద్వారా భారీగా ఆస్తులు డబెట్టారనే ఆరోపణలతో అవినీతి నిరోధక చట్టం కింద ఈ చర్యలు తీసుకున్నారు. ఈ ఆస్తుల యొక్క అసలు మార్కెట్ విలువ డాక్యుమెంట్లలో చూపిన దానికంటే చాలా రెట్లు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అలాగే, సోదాల సమయంలో సదరు అధికారి నివాసంలో 23 విదేశీ మద్యం బాటిళ్లను డా అధికారులు గుర్తించి, ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించారు. భీవ్ రెడ్డికి సంబంధించి ఇంకా అదనంగా ఉన్న ఆస్తులపై ప్రస్తుతం ధృవీకరణ ప్రక్రియ , సు విచారణ కొనసాగుతోంది.

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

- తుది దశలో స్థలాల సేకరణ
- దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజానావ, హైదరాబాద్ : క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రతి పేద కుటుంబానికి ఇల్లు' అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ్యర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు టాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా డా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే వలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

పంజాబ్ కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు

- పీసీసీ చీఫ్‌గా రాజా వారింగ్ కొనసాగింపుతో చన్నీ అసంతృప్తి
- అంతర్గత విభేదాలపై ఆప్, బీజేపీ విమర్శలు

చండీగఢ్: పంజాబ్ కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పుపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడినా, అంతర్గత అసంతృప్తి మాత్రం బయటపడుతోంది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా అమరీందర్ సింగ్ రాజా వారింగ్‌ను కొనసాగిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకో వడంతో మాజీ ముఖ్యమంత్రి, జలంధర్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ అసంతృప్తికి గురైన ట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం తన నివా సంలో మద్దతుదారులతో సమావే శం నిర్వహించను న్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 2027 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ బుధవారం పంజాబ్ రాష్ట్ర కమిటీలను ప్రకటించింది. ఇందులో రాజా వారింగ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించ డంతో పాటు చన్నీకి ప్రచార కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించింది. ప్రతిపక్ష నేతగా ప్రతాప్ సింగ్ బజ్వా కొనసాగగా, మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్‌జిందర్ సింగ్ రంధావాను కోర్ కమిటీ చైర్మన్‌గా నియమించింది. అయితే పీసీసీ అధ్యక్ష పదవిని ఆశించిన చన్నీ ఈ నిర్ణయంతో అసం తృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. చన్నీ మద్దతుదారులు ఈ నిర్ణయంపై నిరాశ వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో అంతా సవ్యంగా ఏమీ లేదు..

ఇదిలా ఉండగా, కాంగ్రెస్‌లో అంతా సవ్యంగా లేదంటూ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), బీజేపీ విమర్శలు గుప్పించాయి. కొత్త బాధ్యతలు అప్పగిం చినప్పటికీ చన్నీ, రంధావా పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు కూడా చెప్పలేదని ఆప్ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తూ, బలమైన సంస్థాగత వ్యవస్థను నిర్మించకుండా అందరికీ పదవులు పంచి లాలీపాప్‌లు ఇచ్చినట్లు వ్యవహరిం చిందన్నారు. మరోవైపు ఆప్ మంత్రి హర్పాల్ సింగ్ చీమా కాంగ్రెస్‌లో పరిస్థితిని ఏక్ అనార్, సౌ బీమార్‌తో పోల్చగా, పంజాబ్ బీజేపీ నేత ప్రీత్ పాల్ సింగ్ బలియావాల్ కూడా కాంగ్రెస్‌లో అసంతృప్తి కనిపిస్తోందని ఎద్దేవా చేశారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో
పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు,
నియోజకవర్గ కేంద్రాలు,
మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.
మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో
పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్
స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు
కనీస అర్హత డిగ్రీ ఉండాలి
మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి
☎ 9948433277, 9014966169



EDITORIAL

తెలంగాణలో సవాళ్ల రాజకీయాలు!

> తెలంగాణలో సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. ఇప్పుడే ఎన్నికలు లేవు. మరో రెండేళ్ల సమయం ఉంది. అయినా అప్పుడే ఎన్నికల వేడి పుట్టించేస్తున్నారు. కాంగ్రెస్‌ది రెండున్నరేండ్ల చెత్త పాలన అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్‌రావులు విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్ఎస్ అప్పులు చేసి, రాష్ట్రాన్ని ఆగం చేసిందని సీఎం సహా మంత్రులు అడపాదడపా విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలపై లెక్కలతో పక్కాగా వివరిస్తామని ప్రతిగా బీఆర్ఎస్ నేతలు సవాళ్లు విసరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సవాళ్లు ప్రతిసవాళ్లతో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార పార్టీని ఎండగట్టడమే పనిగా బిఆర్ఎస్ పనిచేస్తోంది. విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా ఈ మధ్య సిఎం రేవంత్ డా ఘాటుగానే దాడి చేస్తున్నారు. ఎపిలో డా దాదాపు ఇదే తరహా రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్ పార్టీని గొడ్డలి పార్టీ అంటూ అధికార టిడిపి దుమ్మెత్తి పోస్తోంది. జగన్ కూడా ఏపీలో చట్టాలకు విలువ లేకుండా పోయిందని అంటున్నారు. మొత్తంగా అభివృద్ధి, ప్రజల అవస రాలు పక్కకు పోయాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. తమ రాజకీయం కోసం రాష్ట్ర అభివృద్ధిని, పాలనను పక్కన పెట్టారు. ఇకపోతే తెలంగాణలో అంతకుమించి అన్నట్లుగా సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీ యాలు వేడెక్కాయి. ఇప్పుడే ఎన్నికలు లేవు. మరో రెండేళ్ల సమయం ఉంది. అయినా అప్పుడే ఎన్నికల వేడి పుట్టించేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీది రెండున్నరేండ్ల చెత్త పాలన అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్‌రావులు విమర్శలు గుప్పిస్తున్నారు. బిఆర్ఎస్ అప్పులు చేసి, రాష్ట్రాన్ని ఆగం చేసిందని సిఎం రేవంత్ సహా మంత్రులు అడపాదడపా విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాల పై లెక్కలతో పక్కాగా వివరిస్తామని ప్రతిగా బీఆర్ఎస్ నేతలు సవాళ్లు విసరుతున్నారు. అసెంబ్లీ లేకపోతే వేదిక ఏదైనా బీఆర్ఎస్ తరఫున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. పాలనావైఫల్యా లను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీ యాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని కెటిఆర్ చాలెంజ్ చేశారు. కాగా, టీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందిం చారు. తాను తెలంగాణ భవన్‌కు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో వూ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. వూదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాలన్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీ యాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో టీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే ంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు టీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే టీఆర్ డా వస్తారన్నారు. ఇలా రోజుకో సవాల్, ప్రతి సవాల్‌లో రాజకీయాలు నడుస్తున్నాయి. ఏ హావూలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు హాట్‌హాట్‌గా సాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు అడపాదడపా బిజెపి, బిఆర్ఎస్లను లక్ష్యంగా నేరుగా విమర్శలు చేస్తున్నారు. తెలంగా ణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నా, అప్పుడే ఎలక్షన్ మూడ్ వచ్చేస్తున్నట్టు కనిపిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు అదే తరహా ప్లానింగ్‌లో ఉన్నాయి. అందునా అధికారంలో ఉన్నాం కాబట్టి ఎక్కడా తగ్గడదన్న ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీలో, ప్రత్యేకించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిలో కనిపిస్తోంది. రాష్ట్రంలో రెండోసారి అధికారం చేపట్టేందుకు అవసరమైన ఎత్తుగడలకు ఆయన పదును పెడుతున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే మళ్లీ కాంగ్రెస్ సర్కార్ వస్తుందని, తానే సిఎంనని పదేపదే ప్రకటిస్తున్నారు. ఇదంతాఒక ఎత్తయితే విపక్ష బిఆర్ఎస్, బిజెపిలను దెబ్బ కొట్టడంతో పాటు, బలంగా లేని చోట కాంగ్రెస్ను బలోపేతం చేసే పనిలో పడ్డారని తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ ఎక్కడైతే బలంగా లేదో అక్కడి నుంచే కార్యాచరణ మొదలు పెట్టాలని రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టడానికి అక్కడి నుంచే యుద్ధం ప్రారంభించాలని సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో దీనికి సంబంధించిన చర్చలు గట్టిగానే నడుస్తున్నాయి. వచ్చే డిసెంబర్ నుంచి తన పొలిటికల్ స్కెచ్‌ని అమలు చేసే పనిలో ముఖ్యమంత్రి ఉన్నట్టు తెలుస్తోంది. అందుకు ఇప్పటినుంచి గ్రౌండ్ వర్క్ మొదలు పెట్టినట్టు స మాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ని రెండోసారి అధికారంలోకి తీసుకొస్తానని ఇప్పటి చేసిన ప్రకటనకు అనుగుణంగా పొలిటికల్ గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో ఉన్నారన్నది పొలిటికల్ టాక్. డిసెంబర్ తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే ఉండాలని రేవంత్ డిసైడ్ అయినట్టు కనపడుతోంది. అందుకోసం ప్రధానంగా ఉత్తర తెలంగాణ వూద ఫోకస్ పెట్టబోతున్నారట. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టుంది. గత ఎన్నికల్లో ఆ విషయం నిరూపితమైంది కూడా. కానీ, ఉత్తర తెలంగాణలో బీజేపీ బలపడుతున్నం దున ఇక అక్కడ ఫోకస్ చేయాలన్నది సీఎం ప్లాన్‌గా తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ నుండి తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేసే పనిలో భాగంగా బస్సు యాత్ర లేదంటే పాదయాత్ర చేయాలని భావిస్తు న్నట్టు సమాచారం. ప్రభుత్వ పథకాల అమలు, రాజకీయ ఎత్తుగడల్ని అక్కడి నుంచే అమలు చేయాలని భావిస్తున్నారని సమాచా రం. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్, బీజేపీల కట్టడిని అక్కడి నుంచే మొదలు పెట్టాలనుకుం టున్నట్లు అర్థం అవుతోంది. ఓట్ బ్యాంకును పెంచుకోవడంతో పాటు,తన రెండున్నరేళ్ళ పాలన, గత బీఆర్ఎస్ పాలనపై చర్చకు పెట్టడంతో పాటు ంద్రంలోని బీజేపీ తీరు, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కూడా ప్రజలు మాట్లాడుకునేలా చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించారు రేవంత్‌రెడ్డి. అది ఎలా ఉన్నా విపక్ష పార్టీలకు చెక్ పెట్టే లక్ష్యంతో ఏకంగా రెండు పార్టీలపై దాడిని ముమ్మరం చేశారు. దీంతో తెలంగాణలో రాజకీయం వేడెక్కింది.

> ప్రభుత్వ పథకాల అమలు, రాజకీయ ఎత్తుగడల్ని అక్కడి నుంచే అమలు చేయాలని భావిస్తున్నారని సమాచా రం. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్, బీజేపీల కట్టడిని అక్కడి నుంచే మొదలు పెట్టాలనుకుంటున్నట్లు అర్థం అవుతోంది. ఓట్ బ్యాంకును పెంచుకోవడంతో పాటు,తన రెండున్నరేళ్ళ పాలన, గత బీఆర్ఎస్ పాలనపై చర్చకు పెట్టడంతో పాటు ంద్రంలోని బీజేపీ తీరు, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కూడా ప్రజలు మాట్లాడుకునేలా చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది.

సర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

- **రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ప్రతినిధులు, బూత్ లెవెల్ అధికారులు, ప్రజలు సమన్వ యంతో పనిచేయాలి**
- **కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

ప్రజానావ, నాగర్‌కర్నూల్ : కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ప్రతినిధులు, బూత్ లెవెల్ అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, బూత్ స్థాయి ఓటరు జాబితా తయారీ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు ఉండి గత ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా బిఎల్‌వోలు అందజేసిన ఎన్యుమరేషన్ పత్రాలను తప్పనిసరిగా పూరించి తిరిగి అందజేయాలని తెలిపారు. ఈ ప్రక్రియలో పత్రాలను తిరిగి సమర్పించకపోతే కొత్తగా రూపొందించే ఓటరు జాబితాలో వారి పేర్లు నమోదు కాకపోయే అవకాశం ఉందన్నారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలని కోరారు. బిఎల్‌వోలు అందజేసిన ఎన్యుమరేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, 2002 ఓటరు జాబితా వివరాల ఆధారంగా సంబంధిత కాలమ్‌లను పూర్తిగా నింపాలని సూచించారు. ముఖ్యంగా మొదటి మూడు భాగాలను పూర్తి చేసి తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోను అతికించి, ఫారంపై సంతకం చేసి ఒక ప్రతిని బిఎల్‌వోకు అందజేయాలని, బిఎల్‌వో నుంచి రసీదు తీసుకుని భవిష్యత్ అవసరాల కోసం భద్రపరుచుకోవాలని తెలిపారు. పత్రాల పూరణలో ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బిఎల్‌వోలను సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని అన్ని బిఎల్‌వోలు, రాజకీయ పార్టీ ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇప్పటికే అందించినట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 880 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటి పరిధిలో 7,31,632 మంది ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. ఇప్పటివరకు 6,42,605 మంది ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాలను బిఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారని, ఇది 87.83 శాతం పూర్తయిందని చెప్పారు. మిగిలిన

పంపిణీని గురువారానికి 100 శాతం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల నుంచి తిరిగి అందిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ధ్రువీకరణ అనంతరం జూలై 31 నాటికి ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధం చేసి అన్ని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. అనంతరం అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి పరిశీలించిన తర్వాత అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత ప్రతి ఓటరు తన పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని సూచించారు. ఒకవేళ పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సంబంధిత ఆర్డీవోను సంప్రదించి అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత ఫారం–6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వివరాల్లో మార్పులు అవసరమైతే ఫారం–8 ద్వారా సవరణలు చేసుకోవచ్చని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతుం దని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, అనర్హులైన వారు జాబితాలో చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల మార్పులు, బిఎల్‌వోల పనితీరు, పత్రాల పంపిణీ తదితర అంశాలపై పలు సూచనలు చేయగా, వాటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అరుణ రెడ్డి, ఆర్డీవో అర్చన, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్, వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

- **ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు కలెక్టర్ చంద్రశేఖర్ సూచన**

ప్రజానావ, నల్లగొండ: కపస్ కాంతి పథకంలో భాగంగా పంపిణీ చేస్తున్న పత్తి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కోరారు. కట్టంగూరు రైతు వేదికలో గురువారం నిర్వహించిన పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కపస్ కాంతి పథకంలో భాగంగా 19 ప్రముఖ కంపెనీలకు చెందిన లక్షా 65 వేల పత్తి విత్తనాల ప్యాకెట్లు జిల్లాలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు సస్యరక్షణ మందులైన వేప నూనె, సూక్ష్మ పోషకాలు, జీవ నియంత్రణ ఎరువులు కూడా ఉచితంగా అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, కట్టంగూరు తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సు కోసమే 'ప్రజావాణి'

- **ఉచిత ఆరోగ్య పరీక్షలు, మరిన్ని హెల్త్ క్యాంపుల నిర్వహణకు కృషి చేస్తాం**
- **కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్**

ప్రజానావ, ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ప్రజల శ్రేయస్సు కోసం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రతి గురువారం 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ ఆధ్వర్యంలో ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో పేద ప్రజల సౌకర్యార్థం మరిన్ని ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.

గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, సీనియర్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరరావు, కమర్తపు మురళి, రుద్రగాని ఉపేందర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, కల్వకుంట్ల గోపాల్, బచ్చలకూర నాగరాజు, కొట్టే రాజశేఖర్, గొల్లపూడి వీరయ్య, బండి మాధవరావు, దామా స్వరూపతో పాటు జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, ఏలూరి రవికుమార్, జెర్రిపోతుల అంజనీ కుమార్, ఆజ్గర్, ఫరీద్ ఖాద్రి, సుగుణ, ప్రతిభారెడ్డి, లక్ష్మి , శ్రీలత, శివ నాయక్, బండి నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర మోసగాళ్ల ముఠా అరెస్ట్

- **నకిలీ కరెన్సీ పేరుతో కోట్ల రూపాయల మోసం**
- **ముఠాలో ఆర్ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రమేయం ఉన్నట్లు పోలీసుల వెల్లడి**

ప్రజానావ, ఖమ్మం/సత్తుపల్లి: నకిలీ కరెన్సీ పేరుతో అమాయకులను మోసం చేస్తూ భారీ దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం 12 మంది నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ ముఠాలో ఒక రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్ఐ), ఒక కానిస్టేబుల్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.17.60 లక్షల నగదు, రెండు ఇన్నోవా కార్లు, ఒక ఎర్టిగా కారు, ఒక టీవీఎస్ స్కూటీ, 16 సెల్‌ఫోన్లు, పోలీస్ యూనిఫామ్‌తో పాటు రూ.500 ముఖ విలువ గల డమ్మీ చిల్డ్రన్ కరెన్సీకి చెందిన 80 బండిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఏసీపీ వసుంధర యాదవ్ వివరాల ప్రకారం, గత జూన్ 25న నమోదైన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు వెలుగులోకి వచ్చింది. వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన బాధితుడు కుర్రా గంగాధర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా

గంగారం ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా మోసం వెనుక ఉన్న వ్యవస్థ బయటపడినట్లు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, నిందితులు నకిలీ లేదా ఇతరుల పేర్లతో ఉన్న సిమ్ కార్డులను వినియోగించి ప్రజలకు ఫోన్ చేసి తమను పెద్ద వ్యాపారులుగా పరిచయం చేసేవారు. తమ వద్ద ఉన్న బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చాలని చెబుతూ, తక్కువ మొత్తానికి అధిక మొత్తంలో నగదు ఇస్తామని నమ్మించి బాధితులను వలలో వేసేవారని పేర్కొన్నారు. బాధితులు నగదుతో వచ్చిన తర్వాత ముందే పథకం ప్రకారం నకిలీ నోట్లతో ఉన్న బ్యాగులు చూపించి, అనంతరం పోలీసులు మాదిరిగా దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసి అసలు నగదును లాక్కుని పరారయ్యేవారని తెలిపారు. ఈ కేసులో ఏ1 నుంచి ఏ12 వరకు ఉన్న నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు. అలాగే ఈ వ్యవహారంలో నకిలీ సిమ్ కార్డులు అందించిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఒకటికి నాలుగు రెట్లు డబ్బు ఇస్తామనే మోసపూరిత ఆఫర్లను ప్రజలు నమ్మవద్దని, అనుమానాస్పద వ్యవహారాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

యూరియా అక్రమాలకు కఠిన చర్యలు

- **చేర్యాల ఏవో సస్పెన్షన్**
- **మూడు ఎరువుల దుకాణాల లైసెన్సుల రద్దు**

ప్రజానావ, సిద్దిపేట : సబ్సిడీపై రైతులకు అందించాల్సిన యూరియాను అక్రమంగా పక్కదారి పట్టించిన వ్యవహారంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిద్దిపేట జిల్లా చేర్యాల మండల వ్యవసాయ అధికారి (ఏవో) బోగేశ్వర్ స్వామిని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సస్పెండ్ చేశారు. యూరియా అక్రమ తరలింపు వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా యంత్రాంగం బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టింది. ఈ కేసులో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆంజనేయ ఫర్టిలైజర్స్, గణేష్ ట్రేడర్స్ నుంచి మొత్తం 6,420 యూరియా బస్తాలను తీసుకుని రైతులకు పంపిణీ చేయకుండా, రైతుల ఆధార్ వివరాలను దుర్వినియోగం చేసి అక్రమంగా యూరియాను మళ్లించిన చేర్యాల పట్టణానికి చెందిన శ్రీ సాయి శివ ఫర్టిలైజర్స్ యజమాని సందీప్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరి పాత్రపై వ్యవసాయ శాఖ పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తోందని తెలిపారు. సబ్సిడీ యూరియాను దుర్వినియోగం చేసి అక్రమాలకు పాల్పడే వ్యాపారులు, సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె. హైమావతి హెచ్చరించారు.

వరి సాగు వీడి పామాయిల్ వైపు మళ్లాలి

- **పామాయిల్ రైతులకు సిరుల పంటగా మారుతుంది**
- **కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రజానావ, సూర్యాపేట: రైతులు వరి సాగును తగ్గించి లాభసాటిగా ఉండే పామాయిల్ తోటల వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. గురువారం సూర్యాపేట మండలం కాసరాబాద్ గ్రామంలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను ఆయన పరిశీలించి, పామాయిల్ సాగు చేస్తున్న రైతు మల్లేష్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పామాయిల్ తోటలు రైతులకు సిరుల పంటగా మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు మేలు చేసే పంటల్లో పామాయిల్ అత్యుత్తమమైనదని పేర్కొన్నారు. వరి సాగుతో పోలిస్తే ఇందులో పెట్టుబడి వ్యయం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. ఒక్కసారి పామాయిల్ తోటను నాటితే నాలుగు సంవత్సరాల నుంచి ఆదాయం ప్రారంభమై దాదాపు 30 సంవత్సరాల వరకు స్థిరమైన అధిక ఆదాయం లభిస్తుందని వివరించారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు 70 శాతం నుంచి 90 శాతం వరకు భారీ సబ్సిడీలు అందిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న ఈ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోట నాటిన మొదటి నాలుగు సంవత్సరాల వరకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.4,200 చొప్పున ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పామాయిల్ తోటల్లో మొదటి మూడు సంవత్సరాల వరకు మొక్కలు పూర్తిస్థాయిలో పెరిగే వరకు రైతులు కోకో, వక్క, మిరియాలు, తమలపాకు వంటి వివిధ అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని

సూచించారు. మూడున్నర సంవత్సరాల తర్వాత పామాయిల్ ద్వారా ప్రధాన ఆదాయం రావడం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య, వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్తయ్య, సూర్యాపేట డివిజన్ ఉద్యాన అధికారి కట్ట స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారులు యారాల సుధాకర్ రెడ్డి, వంగూరి అనిల్, ఆయిల్‌ఫెడ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నిమ్మ గోపికృష్ణ, రైతులు వెదిరే లక్ష్మీ నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి, ఆశబోయిన మల్లేష్, బొమ్మగాని సైదులు, రామకృష్ణ, తన్నీరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్యానికి తావులేదు

- **రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**
- **జిల్లా కలెక్టర్ అంకిత్**

ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. విధుల నిర్వహణలో అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ గురువారం భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వారి హాజరు, విధుల నిర్వహణపై ఆరా తీశారు. సిబ్బంది ఎన్ని షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న మహిళల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు



సేకరించారు. మూడు షిఫ్టుల్లో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ అంకిత్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది స్పందనపై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ఎం. రాధామోహన్, డివైసీఎస్ఆర్ఎంఓ సీతారాం, ఆర్ఎంఓ చైతన్య, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్పీ బకాయిలు వెంటనే చెల్లించాలి

- సింగరేణి అధికారుల దీక్షలకు బీఆర్ఎస్ నేత కౌశిక్ హరి సంఘీభావం
- అప్‌గ్రేడేషన్ జాప్యంపై తీవ్ర విమర్శలు

ప్రజానావ, రామగుండం: సింగరేణి వ్యాప్తంగా అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక్ హరి సంఘీభావం తెలిపారు. ఈ మేరకు ఆర్జీ–1 ఏరియా జీఎం కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సింగరేణి అధికారులకు రావాల్సిన పీఆర్పీ బకాయిలను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. వెంటనే బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పే అప్‌గ్రేడేషన్‌లో జరుగుతున్న జాప్యాన్ని కూడా నివారించి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పీఆర్పీ బకాయిలు క్రమం తప్పకుండా చెల్లించబడేవని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే అధికారులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. భవిష్యత్తులో అధికారులు చేపట్టే ఉద్యమాలకు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంఘం నాయకుడు పులి మోహన్, టీబీజీకేఎస్ నాయకులు చెల్పూరి సతీష్, వాసర్ల జోసెఫ్, మురళీకృష్ణ, జె.వి. రాజు, కాల్వ శ్రీనివాస్, కోదాటి ప్రవీణ్, బొల్లెం శ్రీధర్, మద్దికుంట శంకర్, నిమ్మ రాజుల రవి, గణపురం కళ్యాణ్, సాయి, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌లో చేపల చెరువుల పునరుద్ధరణకు చర్యలు

- నిరుద్యోగ మత్స్యకారులు, యువతకు ఉపాధి కల్పన లక్ష్యం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజానావ, రామగుండం: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం మేడిపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును సందర్శించి ఓబీ డంప్ ప్రాంతాల్లో ఉన్న నీటి వనరులు, చేపల చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వృథాగా ఉన్న చేపల చెరువులను పునరుద్ధరించి చేపల పెంపకానికి వినియోగించాలని సూచించారు. దీనివల్ల స్థానిక నిరుద్యోగ మత్స్యకారులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. చెరువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ప్రభుత్వం చేపట్టిన మత్స్య అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా సింగరేణి ఓబీ డంప్ ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటి వనరులు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చేపల చెరువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నీటి వనరుల్లో చేప పిల్లలను వదిలి చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అలాగే చేపల పెంపకం, నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాంట్రాక్టు పద్ధతిలో లేదా అర్హత కలిగిన మత్స్యకార సహకార సంఘాలకు టెండర్ ప్రక్రియ ద్వారా అప్పగించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామ గుండం ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, మత్స్యశాఖ జిల్లా అధి కారి పి. నరేష్ కుమార్ నాయుడు, ఏజెంట్ లక్కిడి రమేష్, డీజీఎం ఎస్టేట్ కుమార స్వామి, ఏరియా సర్వే ఆఫీసర్ లక్ష్మి రాజం, డీజీఎం (ఫారెస్ట్) కర్ణ, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్ తదితర అధికారులు పాల్గొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయం

Singareni news

ఆర్‌జీ–1 ఏరియాలో ఇంటర్వ్యూలు విజయవంతం

- 14 మంది అభ్యర్థుల ఎంపిక.. మహిళలకు ప్రత్యేక శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

UNDER SCCL - CSR
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A GOVERNMENT COMPANY)
Regional Directorate of Skill Development and Entrepreneur Ship (RDSDE) Hyderabad.

ప్రజానావ, రామగుండం: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రామగుండం ఏరియా–1 జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో స్థానిక స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఇంటర్వ్యూలు విజయవంతమయ్యాయి. ఈ సందర్భంగా మొత్తం 14 మంది అభ్యర్థులు ఉద్యోగ, శిక్షణ అవకాశాలకు ఎంపికయ్యారు. ఆర్జీ–1 ఏరియాలో ఐటీఐ ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసుకున్న అభ్యర్థుల కోసం ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించగా, ఎంపిక ప్రక్రియలో 14 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ ట్రాన్స్‌పరెంట్ కార్పొరేట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ నిర్వహించారు. అలాగే కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మహిళా అభ్యర్థులకు నాన్–టెక్నికల్ విభాగంలో ప్రత్యేక శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎంపికైన మహిళా అభ్య ర్థులకు హైదరాబాద్ లో మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ అందించ నున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం అభ్యర్థులను హైద రాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం హైదరాబాద్ లోని ప్రముఖ కిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కిమ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్జీ–1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం అందిస్తున్న ఇలాంటి సువర్ణ అవకాశాలు, ఉచిత శిక్షణ కార్యక్రమాలను ప్రాంతీయ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జీఎం చంద్రశేఖర్, ఎస్‌డీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, సీనియర్ పీవో శ్రావణ్ కుమార్‌లు ఎంపికైన అభ్యర్థులను అభినందించారు.

మాచారెడ్డి సింగిల్ విండో సొసైటీలో యూరియా కలకలం

- ఐదు బస్తాల అక్రమ నిల్వపై అధికారుల విచారణ
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పాలకవర్గం డిమాండ్

ప్రజానావ, కామారెడ్డి : కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలోని సింగిల్ విండో సహకార సంఘంలో యూరియా బస్తాల అక్రమ నిల్వ కలకలం రేపింది. సొసైటీ పాలకవర్గ సభ్యులు, అధికారులు కలిసి ఒక గదికి తాళం తీసి తనిఖీ చేయగా ఐదు యూరియా బస్తాలతో పాటు తాటి పత్రాలు, ఇతర విత్తనాల బస్తాలు నిల్వ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై పాలకవర్గ సభ్యులు వెంటనే విచారణ చేపట్టి అక్రమ నిల్వకు బాధ్యులెవరో గుర్తించాలని అధికారులను కోరారు. ఈ వ్యవహారంలో సొసైటీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి పాత్రపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సొసైటీ క్లర్క్ పద్మ మాట్లాడుతూ యూరియా బస్తాల నిల్వకు కార్యదర్శి చంద్రారెడ్డి కారణమని ఆరోపించారు. నిల్వలో ఉన్న యూరియాను రైతులకు పంపిణీ చేయాలని ఏఈఓ పవన్‌ను కోరినా స్పందన రాలేదని ఆమె తెలిపారు. ఈ వ్యవహారంలో తనను బలిపశువుగా చేసి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా బస్తాల అక్రమ నిల్వపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సొసైటీ పాలకవర్గ సభ్యులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

రుణాల లక్ష్యాలు చేరాలి.. ఉపాధి రంగానికి చేయూతనివ్వాలి

- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం
- అన్ని గ్రామాలకు బ్యాంకింగ్ సేవలు అందించాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలు జారీ

ప్రజానావ, సిరిసిల్ల: జిల్లాలోని అన్ని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి ఉపాధి రంగానికి చేయూత అందించాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి, శ్రీనిధి పథకాల అమలు, పురోగతితో పాటు అసంఘటిత రంగ కార్మికులకు బీమా కల్పనపై బ్యాంకుల వారీగా సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. 2026–27 సంవత్సరానికి వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.3,262 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.618 కోట్లు, విద్య, గృహ, ఇతర రంగాలకు రూ.148 కోట్లతో కలిపి మొత్తం రూ.4,029 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని నిర్ణయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వ్యవసాయం, విద్య, స్వయం ఉపాధి, పరిశ్రమల ఏర్పాటు వంటి రంగాల్లో రుణాల మంజూరు 100 శాతం లక్ష్య సాధన దిశగా ఉండాలని సూచించారు. గృహ నిర్మాణాలకు రుణాల మంజూరును పెంచాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఆర్‌సేథీ శిక్షణ కేంద్రంలో కుట్టు, డ్రైవింగ్‌తో పాటు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వివిధ కోర్సుల్లో శిక్షణ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. శిక్షణ పొందిన యువత స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని కోరారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, బ్యాంకింగ్ కరస్పాండెంట్ల సేవలను విస్తృతంగా వినియోగించాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, వస్త్ర పరిశ్రమలు, మత్స్య రంగం సహా వివిధ అసంఘటిత రంగాల కార్మికులకు పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై వంటి తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న బీమా పథకాలలో నమోదు చేయించాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత, సైబర్ ఆర్థిక మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించి 1930, 1945 టోల్ ఫ్రీ నంబర్లపై సమాచారం అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు మంచి అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఇప్పటికే ఒక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పనిచేస్తోందని, మరో రెండు యూనిట్లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, మత్స్యశాఖ తదితర శాఖలు నాబార్డ్ ద్వారా అందుబాటులో ఉన్న ఉపాధి, శిక్షణ పథకాలను సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం మల్లికార్జునరావు, ఆర్బీఐ ఏజీఎం గోరేఖర్, నాబార్డ్ డీడీఎం దిలీప్, లీడ్ బ్యాంక్ రీజినల్ హెడ్ నటరాజ్, ఎస్‌బీఐ ఆర్ఎం పద్మజ, టీజీబీ ఆర్ఎం రాజా నరేంద్ర, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వరం వైఫల్యాలపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలి

- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల కుంగుదలకు బాధ్యులు ఎవరో ప్రజలకు వివరించాలి
- రూ.21 వేల కోట్ల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత
- అబద్ధాల ప్రచారం మానుకోవాలి
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు

ప్రజానావ. కరీంనగర్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుదలకు కారణమైన అంశాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు డిమాండ్ చేశారు. కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన బ్యారేజీలు నిర్మాణం పూర్తయి రెండేళ్లు కూడా గడవకముందే కుంగిపోవడం రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద వైఫల్యంగా నిలిచిందన్నారు. ప్రాజెక్టు రూపకల్పనలో ఇంజినీర్ల సూచనలను పక్కనబెట్టి రాజకీయ నిర్ణయాలతో మార్పులు చేయడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు. కాళేశ్వరం వైఫల్యానికి సంబంధించి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత హరీశ్‌రావుపై ఉందన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, మరమ్మతు పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కాళేశ్వరం ద్వారా ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగలేదని పేర్కొన్న ఆయన, కాంగ్రెస్ పాలనలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. జిల్లాలో రైతులకు ఉపయోగపడాల్సిన నీటిని ఇతర ప్రాంతాలకు మళ్లించారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మార్క్‌ఫెడ్ ద్వారా 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న సేకరించామని చెప్పారు. రూ.21 వేల కోట్ల వ్యయంతో 25 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేసి దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతు భరోసా కింద ఇప్పటికే నిధుల విడుదల ప్రారంభించామని, మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా త్వరలో సుమారు రూ.9 వేల కోట్లను నేరుగా జమ చేయనున్నట్లు వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ వంటి హామీలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అధికారం కోల్పోయిన నిరాశతో బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకుని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కామారెడ్డి మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా మోటూరి శ్రీకాంత్

- 16 మంది కౌన్సిలర్ల సమావేశంలో నిర్ణయం
- పట్టణ అభివృద్ధి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీకాంత్ హామీ

ప్రజానావ, కామారెడ్డి : భారతీయ జనతా పార్టీ కామారెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా 39వ వార్డు కౌన్సిలర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజు అధ్యక్షతన 16 మంది బీజేపీ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మోటూరి శ్రీకాంత్‌ను మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ రెండోసారి మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి కౌన్సిలర్లకు కృతజ్ఞత లు తెలిపారు. ప్రజల సమస్యలను మున్సిపల్ కౌన్సిల్‌లో సమర్థవంతంగా ప్రస్తావిస్తూ కామారెడ్డి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి తోటి కౌన్సిలర్లతో కలిసి బూత్ స్థాయిలో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తానని తెలిపారు.

పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

సిరిసిల్ల కాంగ్రెస్ అధ్యక్షుడిగా సూర దేవరాజు

ప్రజానావ, సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సూర దేవరాజు నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ సిరిసిల్ల నియోజకవర్గంలోని పట్టణం, మండల శాఖల అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన సూర దేవరాజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా, ఎంపీటీసీగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పార్టీకి సేవలందించారు. ఇక సిరిసిల్లతోపాటు తంగళ్లపల్లి మండల అధ్యక్షుడిగా మునిగల రాజు, వీర్నపల్లి మండల అధ్యక్షుడిగా భూక్య సంతోష్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడిగా సుదిడి రాజేందర్, ముస్తాబాద్ మండల అధ్యక్షుడిగా గజ్జెల రాజు, గంభీరావుపేట మండల అధ్యక్షుడిగా నిమ్మ ల తిరుపతి గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

వేయించిన పల్లీల్లో పేడ పురుగు కలకలం

- మొన్న పానీపూరి ఘటన, నిన్న బల్లి, నేడు పెండ పురుగు
- ప్రజల ఆరోగ్య భద్రతపై అధికారుల నిర్లక్ష్యం
- తంగళ్ళపల్లి వైన్ పర్మిట్ రూమ్‌లో ఘటన



ప్రజానావ, సిరిసిల్ల : మొన్న పానీపూరి తిని 24 మంది ఆస్పత్రి పాలయ్యారు. అది మరువక ముందే సిరిసిల్ల బాలాజీ స్వీట్ హౌస్ ఖారలో బల్లి రావడం కలకలం రేపింది. తాజాగా గురువారం పల్లీల్లో పేడ పురుగులు రావడం చర్చనీయంశమైంది. ఇలా వరుస ఘటనలు జరుగుతుండడం అధికారుల నిర్లక్ష్యం బయట పడుతుంది. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఓ వైన్స్ పర్మిట్ రూములో పల్లీలు కొన్న ఓ కస్టమర్ కంగుతిన్నడు. పల్లీల్లో పేడ పురుగు రావడంతో కస్టమర్ యజమానులను నిలదీశాడు. యజమానులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా కస్టమర్ తో దురుసుగా వ్యవహరించారు. జిల్లాలో ఒకటి తర్వాత ఒకటి ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నా అధికారులకు మాత్రం చీమ కుట్టినట్టూ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల ప్రకారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఓ పర్మిట్ రూమ్‌లో గురువారం ఆందోళనకర ఘటన చోటుచేసుకుంది. మందు సేవించేందుకు వచ్చిన వినియోగదారులు నూనెలో వేయించిన పల్లీలు ఆర్డర్ చేయగా, వాటిలో వేయించిన పురుగు కనిపించడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. యాజమాన్యం నిర్లక్ష్యంపై అక్కడే ఉన్న వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల తయారీలో కనీస పరిశుభ్రతా ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపించారు. ఇలాంటి నిర్లక్ష్యం వల్ల ప్రజల ఆరోగ్యాలు ముప్పులో పడుతున్నాయని వినియోగదా రులు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతపై వరుసగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటన మరోసారి స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. నిబంధనలు ఉల్లంఘించి అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు విక్రయిస్తున్న సదరు పర్మిట్ రూమ్ యాజమాన్యంపై ఆహార భద్రత, ఎక్సైజ్ శాఖ అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వరంగల్‌లో పండ్ల మార్కెట్ నిర్మాణం చేపట్టాలి

- రైతు ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, రైతు సంఘాల నేతల డిమాండ్
- లక్ష్మీపురం మార్కెట్‌ను విస్తరించి ఆధునిక సదుపాయాలతో నిర్మించాలని సూచన

ప్రజానావ, వరంగల్ : రైతులకు సౌకర్యార్థం వరంగల్‌లో నూతన పండ్ల మార్కెట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. వరంగల్ నగరంలోని తెలంగాణ రైతు భవనంలో అబ్బనికుంట రైతు భవనంలో సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన రైతు ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్‌లో లక్ష్మీ పురం పండ్ల మార్కెట్‌ను నాలుగేళ్ల క్రితం కూలగొట్టి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు. పండ్ల పంటలు పండించిన రైతులు తమ ఉత్పత్తులను ఎక్కడ విక్రయించాలో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. వ్యాపారులు నగరంలో తమకు అనుకూలమైన ప్రాంతాల్లో షాపులు అద్దెకు తీసుకుని వ్యాపారం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే మార్కెట్ నిర్మాణానికి సుమారు 9 కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ పనులు పూర్తి కాకపోవడం ఆవేదనకరమని అన్నారు. పండ్ల మార్కెట్‌ను 20 నుంచి 30 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక సదుపాయాలతో నిర్మించాల్సిన అవసరం ఉందని సూచించారు. నగరానికి సమీపంలో 20 నుంచి 30 ఎకరాల స్థలాన్ని కేటాయించి పూర్తి స్థాయి పండ్ల మార్కెట్ నిర్మిస్తేనే అది సమర్థవంతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కొంగ వీరస్వామి హాజరయ్యారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క మొగిలి, ఏఐకేఎస్ఎస్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్, ఏఐకేఎస్ జిల్లా కన్వీనర్ సుధమల్ల భాస్కర్, ఓదెల రాజయ్య, ప్రజా సంఘాల నాయకులు సోమ రామ్మూర్తి, నున్న అప్పారావు, కుమార్ గాడ్గే, ఊరటి హంసల్ రెడ్డి, సిర్ర రవీందర్, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బొల్లు ఎల్లయ్య, లడే మోహన్ రావు, బరపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణ కోసం కన్వీనర్‌గా సోమిడి శ్రీనివాస్‌ను ఎన్నుకుని 11 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.

బెల్లంపల్లి అక్కాచెల్లెళ్లకు నంది అవార్డులు

- కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రతిభ చాటిన వెన్నెల, శ్రీనిత్య

ప్రజానావ, బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణానికి చెందిన అక్కాచెల్లెళ్లు వేముల వెన్నెల, వేముల శ్రీనిత్య తమ ప్రతిభతో మరోసారి గుర్తింపు పొందారు. ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన అన్నమయ్య 617వ జయంతి ఉత్సవాల్లో కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకుని తమ ప్రతిభను చాటుకున్నారు.

మెడికల్, ఇంజినీరింగ్ ప్రవేశాల్లో భారీ మార్పులు

- బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీపై కేంద్రం కసరత్తు
- నీట్, జేఈఈ ప్రవేశ విధానంలో సంస్కరణలకు రంగం సిద్ధం
- కోచింగ్ ఆధారిత విధానానికి చెక్, పేపర్ లీకేజీలకు అడ్డుకట్టే లక్ష్యం

న్యూఢిల్లీ: దేశంలో మెడికల్, ఇంజినీరింగ్ వంటి వృత్తి విద్యా కోర్సుల ప్రవేశ విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేస్తోంది. ప్రవేశ పరీక్షలపై పూర్తిగా ఆధారపడే ప్రస్తుత విధానానికి బదులుగా, ఇంటర్మీడియట్ లేదా బోర్డు పరీక్షల మార్కులకు కూడా ప్రాధాన్యం కల్పించే ప్రతిపాదనను పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ ఇచ్చే విధానంపై కేంద్ర విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. నీట్, జేఈఈ వంటి జాతీయ ప్రవేశ పరీక్షలను పాఠ్యాంశాలకు మరింత అనుగుణంగా రూపొందించడం, కోచింగ్ సెంటర్లపై విద్యార్థుల ఆధారపడటాన్ని తగ్గించడం, దశలవారీగా కంప్యూ టర్ ఆధారిత పరీక్షల విధానాన్ని విస్తరించడం వంటి సంస్కరణలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ చర్యలతో ప్రవేశ వ్యవస్థను మరింత పారదర్శకంగా, విద్యార్థి కేంద్రంగా మార్చాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రవేశ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయత పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం గత ఏడాది తొమ్మిది మంది సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ కమిటీ బోర్డు పరీక్షల మార్కులకు వెయిటేజీ కల్పించే విధానంతో పాటు ప్రవేశ పరీక్షల సంస్కరణలపై సమగ్ర అధ్యయనం నిర్వహిస్తోంది. రానున్న వారాల్లో తుది నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగా కేంద్రం కీలక విధాన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం వైద్య, ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు పూర్తిగా నీట్, జేఈఈ వంటి జాతీయ ప్రవేశ పరీక్షల ఫలితాల ఆధారంగానే జరుగుతున్నాయి. బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం అర్హత మాత్రమే కాగా, ప్రవేశం మాత్రం ఎంట్రెన్స్ పరీక్షలో సాధించిన ర్యాంకుపైనే ఆధారపడి ఉంది. అయితే ఇటీవలి కాలంలో ప్రవేశ పరీక్షల్లో పేపర్ లీకేజీలు, మూల్యాంకన లోపాలు, పరీక్షల నిర్వహణపై తలెత్తిన వివాదాలు దేశవ్యాప్తంగా ఆందోళనకు దారితీశాయి. మరోవైపు, ర్యాంకుల కోసం విద్యార్థులు కోచింగ్ సెంటర్లపై అధికంగా ఆధారపడడం, తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతుండటంతో ప్రస్తుత విధానంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల పాఠశాల విద్యలోని ప్రతిభకు కూడా సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ, ప్రవేశ వ్యవస్థను మరింత సమతుల్యంగా, పారదర్శకంగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం సంస్కరణలను అమలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

టెలిగ్రామ్, సిగ్నల్‌కూ కేంద్రం నోటీసులు

న్యూఢిల్లీ: వాట్సాప్‌కు నోటీసులు జారీ చేసిన కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక (ఐటీ) శాఖ తాజాగా టెలిగ్రామ్, సిగ్నల్ మెసేజింగ్ వేదికలకూ నోటీసులు పంపింది. ఈ యాప్‌లలో ఇప్పటికే అమల్లో ఉన్న యూజర్‌నేమ్ ఫీచర్‌పై వివరణ కోరు తూ, దాని వల్ల తలెత్తే మోసాలు, నకిలీ గుర్తింపులు (ఇంపర్సనేషన్), ఫిషింగ్ దాడులు వంటి సైబర్ నేరాలను ఎలా నివారిస్తున్నారో వివరించాలని ఆదేశించింది. యూజర్‌నేమ్ ఫీచర్ ద్వారా మొబైల్ నంబర్‌ను పంచుకోకుండానే ఇతరులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుంది. అయితే ఇదే సదుపాయాన్ని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేసి ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, నకిలీ గుర్తింపుల తో మోసాలకు పాల్పడే అవకాశం ఉందన్న ఆందోళన లను కేంద్రం వ్యక్తం చేసింది. ప్రత్యేకంగా టెలిగ్రామ్ ను ఉద్దేశించి ఈ ఫీచర్‌ను కొనసాగించాల్సిన అవసరం ఏమిటని ప్రభుత్వం ప్రశ్నించినట్లు సమాచారం. అలాగే యూజర్‌నేమ్ ఫీచర్‌కు సంబం ధించి భద్రతా ప్రమాణాలు, మోసాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమగ్ర వివరణ ఇవ్వాలని టెలిగ్రామ్, సిగ్నల్‌లను కోరింది. ఇప్పటికే వాట్సాప్ ప్రవేశపెట్టనున్న యూజర్‌నేమ్ ఫీచర్‌పై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వంతో సంప్రదిం పులు పూర్తయ్యే వరకు దాన్ని అమలు చేయవద్దని సూచించింది. దీనిపై మెటా స్పందిస్తూ, వినియోగ దారుల భద్రత కోసం పలు రక్షణ చర్యలను ఏర్పాటు చేశామని, మోసాలు, నకిలీ ఖాతాలను అరికట్టేందు కు ప్రత్యేక వ్యవస్థలు అమల్లో ఉంటాయని పేర్కొంది. ఇటీవలి కాలంలో టెలిగ్రామ్‌లో మోసపూరిత కార్యక లాపాలు, నకిలీ సమాచారం, సున్నితమైన కంటెంట్ వ్యాప్తిపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రం తన పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ప్రముఖ మెసేజింగ్ వేదికల యూజర్‌నేమ్ ఫీచర్లపై సమగ్ర పరిశీలన ప్రారంభించినట్లు తెలుస్తోంది.

భారత్-జపాన్ బంధాలకు కొత్త శక్తి

న్యూఢిల్లీ: భారత్, జపాన్ ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఇరు దేశాలు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయే తకైచి గురువారం నిర్వహించిన 16వ భారత్–జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆర్థిక భద్రత, రక్షణ, ఇంధన భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), అత్యాధునిక సాంకేతికతల రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. శిఖరాగ్ర సమావేశం అనంతరం ఇరు దేశాలు ఆర్థిక భద్రతపై సంయుక్త రోడ్‌మ్యాప్, కృత్రిమ మేధ సహకారంపై సంయుక్త ప్రకటన, ఇంధన సరఫరా వ్యవస్థ బలోపేతానికి సంబంధించిన పత్రాలను విడుదల చేశాయి. నౌకా నిర్మాణం, విమానయానం, లాజిస్టిక్స్ రంగాల్లో సహకారం పెంచేందుకు నెక్స్ట్ జనరేషన్ మొబిలిటీ పార్ట్‌నర్‌షిప్ ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఖరారు చేశాయి. 2011లో అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ)ను ప్రస్తుత పరిస్థితు లకు అనుగుణంగా నవీకరించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. ప్రపంచ వాణిజ్య విధానాల్లో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని ఈ ఒప్పందాన్ని సమగ్రంగా పునర్విమర్శించనున్న ట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ తెలిపారు. రక్షణ రంగంలో తొలి సంయుక్త అభివృద్ధి ప్రాజెక్టుగా నౌకాదళం కోసం రేడియో యాంటెన్నా అభివృద్ధి ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భవిష్యత్‌లో మరిన్ని రక్షణ సాంకేతికతలను సంయుక్తంగా అభివృద్ధి చేసి ప్రాంతీయ శాంతి, సముద్ర భద్రతకు తోడ్పడాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ భారత్‌లో వెయ్యి బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాల ఏర్పాటుకు జపాన్ సహకరించనుంది. అలాగే బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, అణుశక్తి రంగాల్లో భాగస్వామ్యాన్ని విస్తరించి స్వచ్ఛ ఇంధన లక్ష్యాలను సాధించాలని నిర్ణయించారు. చమురు సరఫరాలో అంతరాయాలు వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇంధన స్థిరత్వంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టను న్నారు. భారత్‌లో జపాన్ పెట్టుబడులను మరింత పెంచేందుకు వచ్చే పదేళ్లలో 10 ట్రిలియన్ యెన్‌ల పెట్టుబడులు తీసుకురావడంతో పాటు దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా రు. గత ఏడాదిలోనే 100కుపైగా కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని, వాటి ద్వారా 10 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని మోదీ తెలిపారు.

అవసరమైన సహకారాన్ని కొనసాగిస్తాం

ముంబై–అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టును ఇరు దేశాల ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా మరోసారి గుర్తించారు. ప్రాధాన్య మార్గాల్లో 2027 నాటికి వాణిజ్య సేవలు ప్రారంభించాలన్న భారత లక్ష్యానికి అవసరమైన సహకారం కొనసాగిస్తామని తకైచి హామీ ఇచ్చా రు. భవిష్యత్ హైస్పీడ్ రైలు కారిడార్ల అభివృద్ధిలో జపాన్ కంపెనీలు భాగస్వాములు కావాలని మోదీ ఆహ్వానించారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, నియమాల ఆధారిత వ్యవస్థ కొనసాగడం అత్యంత కీలకమని ఇరు దేశాలు స్పష్టం చేశాయి. తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రంలోని పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బలప్రయోగం ద్వారా యథాతథ స్థితిని మార్చే ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. భారత్–జపాన్ దౌత్య సంబంధాలకు 2027లో 75ఏళ్లు పూర్తికానున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించేందుకు కూడా ఇరు దేశాలు అంగీ కరించాయి. వాణిజ్యం, పెట్టుబడులు, విజ్ఞాన–సాంకే తిక రంగాలు, ప్రజల మధ్య సంబంధాలు, రక్షణ, భద్రత తదితర రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలని ఇరు దేశాధినేతలు సంకల్పించారు.

అగ్రరాజ్యంలో చీకటి కోణం

- రహస్యంగా 16మంది చిన్నారుల నిర్బంధం
- ఓ కేసు కోసం వెళ్లిన పోలీసులకు కనపడ్డ దృశ్యం

న్యూయార్క్ : అగ్రరాజ్యం అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. 16 మంది చిన్నారులను ఏళ్ల తరబడి ఓ పాడుబడిన ఇంట్లో బంధించి ఉంచిన విషయం తాజాగా బయటపడింది. మరో సు దర్యాప్తు నిమిత్తం పోలీసులు ఆ ఇంటికి వెళ్లగా అక్కడ కనిపించిన దృశ్యాలు వారిని దిగ్భ్రాంతికి గురి చేశాయి. అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను వెంటనే రక్షించిన పోలీసులు, వారిని బంధించిన నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఒహాయో రాష్ట్రంలోని హామ్డెన్‌లో రైల్వే ట్రాక్ పక్కన దట్టమైన చెట్లు, పొదల మధ్య ఉన్న ఓ ఇంటికి పోలీసులు సెర్చ్ వారెంట్‌తో వెళ్లారు. అక్కడ 16 మంది చిన్నారులను వారి తల్లిదండ్రులు, తాతా అమ్మమ్మలు బంధించి ఉంచినట్లు గుర్తించారు. గత నాలుగేళ్లుగా వారు అమానవీయ పరిస్థితుల్లో జీవిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. బాధిత చిన్నారు లను 12 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పు గల ఒ గదిలో ఉంచినట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. చిన్నారుల వయస్సు 18 నెలల నుంచి 18 సంవత్సరాల మధ్య ఉండగా, వారిలో బాలురు, బాలికలు ఉన్నారు. అంతేకాక, ఆ ఇంట్లో ఇంతమంది చిన్నారులు ఉన్న విషయం చుట్టుపక్కల వారికి డా తెలియకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. చిన్నారులకు బయటి ప్రపంచంతో దాదాపు ఎలాంటి సంబంధం లేకుండా ఉంచినట్లు అధికారు లు గుర్తిం చారు. వారిలో ఎవరినీ ఇప్పటివరకు తల్లిదండ్రులు పాఠశాలకు పంపలేదు. చాలా కాలం పాటు బంధించబడటంతో వారు సాధారణంగా మాట్లాడ టాని ఇబ్బంది పడుతున్నట్లు ఒహాయో అటార్నీ జనరల్ తెలిపారు. దాదాపు అందరూ అడవి మనుష ల్లా కనిపించారని ఆయన పేర్కొన్నారు. ఈ 16 మంది చిన్నారులూ ఒ కుటుంబానికి చెందినవారని అధికారులు వెల్లడించారు. రక్షించిన వెంటనే ఏడుగురు చిన్నారులను చికిత్స కోసం కొలంబస్లోని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హెలికాప్టర్‌లో అత్యవసర చికిత్స కోసం తరలించాల్సి వచ్చింది. ఘటనలో పిల్లల తల్లిదండ్రులు, తాతా అమ్మమ్మలైన గ్యారీ సైడర్స్ జూనియర్, గ్యారీ సైడర్స్ సీనియర్, క్రిస్టినా సైడర్స్, ఎలిజబెత్ సైడర్స్‌లపై సెకండ్–డిగ్రీ ఫెలనీ 'చైల్డ్ ఎండేంజర్‌మెంట్' అభియోగాలు నమోదు చేశారు. అనంతరం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. మరోవైపు ప్రతి నిందితుడికి 3 లక్షల డాలర్ల పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేయాలని కోర్టు నిర్ణయించింది.

కల్పిత తీర్పులు అస్సలు సహించం

న్యూఢిల్లీ: న్యాయ వ్యవస్థలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సరైన ధ్రువీకరణ లేకుండా ఏఐ సాయంతో రూపొందించిన సమాచారం, కల్పిత తీర్పులు లేదా ఉనికిలో లేని న్యాయపూర్వ నిర్ణయాలను ఆధారంగా చేసుకోవడం న్యాయ వ్యవస్థ విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీస్తుందని స్పష్టం చేసింది. ఏఐ వినియోగానికి స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, దీనిపై అధ్యయనం చేసి సిఫార్సులు చేయడానికి కమిటీని ఏర్పాటు చేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. ఎస్సెల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన దివాలా వ్యవహారంలో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఇచ్చిన తీర్పును విచారిస్తున్న సందర్భంగా జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా ఎన్‌సీఎల్‌టీ తీర్పులో అసలు ఉనికిలోనే లేని పూర్వ తీర్పులను ప్రస్తావించినట్లు సుప్రీం కోర్టు గుర్తించింది. అవి కృత్రిమ మేధ ఆధారిత సాధనాల సాయంతో సృష్టించిన కల్పిత న్యాయ నిర్ణయాలుగా తేలడంతో ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వాస్తవా లకు విరుద్ధమైన, ధ్రువీకరణ లేని సమాచారాన్ని న్యాయ తీర్పుల్లో చేర్చడం అత్యంత ప్రమాదకర మని, అది న్యాయ ప్రక్రియ పవిత్రతను దెబ్బతీసే చర్యగా అభివర్ణించింది. ఈ నేపథ్యంలో ఎన్‌సీఎల్‌టీ తీర్పును సుప్రీం కోర్టు పక్కనపెట్టి, కేసును చట్టబద్ధ మైన ఆధారాల ప్రకారమే పునఃపరిశీలించాలని స్పష్టం చేసింది. భవిష్యత్తులో న్యాయస్థానాలు ఏఐ ద్వారా రూపొందిన సమాచారం లేదా న్యాయ పూర్వ తీర్పులను ఎట్టి పరిస్థితుల్లోనూ ధ్రువీకరించ కుండా స్వీకరించరాదని సూచించింది. న్యాయరంగంలో ఏఐ వినియోగం అనివార్యంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, సాంకేతికతను స్వాగతిస్తూనే దాని దుర్వినియోగాన్ని అడ్డుకునే పటిష్ఠ వ్యవస్థ అవసరమని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. న్యాయ వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత, చట్టబద్ధతకు ఎలాంటి భంగం కలగకుండా ఏఐ వినియోగానికి సమగ్ర విధివిధానాలు రూపొందిం చాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సూచించింది.

రక్షణ మంత్రిని కలిసిన నూతన ఆర్మీ చీఫ్

- ఇరువురి భేటీ.. సరిహద్దు భద్రత, సైన్యం ఆధునికీకరణపై చర్చ

న్యూఢిల్లీ: ఇటీవల భారత సైన్యానికి 31వ ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన జనరల్ ధీరజ్ సేథ్ గురువారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని కర్తవ్య భవన్–2లో జరిగిన ఈ భేటీకి సంబంధించిన వివరాలను రక్షణ మంత్రి కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడిస్తూ సమావేశానికి సంబంధించిన చిత్రాలను విడుదల చేసింది. జూన్ 30న ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్ సేథ్ దాదాపు 13 లక్షల మంది సిబ్బందితో కూడిన భారత సైన్యానికి నాయకత్వం వహిస్తున్నారు. సరిహద్దు భద్రతా సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటూనే స్వావ లంబన, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భవిష్యత్ సైన్య నిర్మాణం దిశగా ఆయన బాధ్యతలు చేపట్టారు. జనరల్ ఉపేంద్ర ద్వివేదీ పదవీ విరమణ అనంతరం ధీరజ్ సేథ్ ఆర్మీ చీఫ్‌గా నియమితుల య్యారు. 1986లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో కమిషన్ పొంది న ఆయన జాతీయ రక్షణ అకాడమీ (ఎన్‌డీఏ), ఖడక్వాస్లా పూర్వ విద్యార్థి. పశ్చిమ సరిహద్దులోని రెండు కీలక ఆపరేషనల్ కమాండ్లకు నాయకత్వం వహించిన అరుదైన అనుభవం ఆయన సొంతం. బుధవారం సౌత్‌బ్లాక్‌లో నిర్వహించిన కార్యక్రమం లో జనరల్ ధీరజ్ సేథ్‌కు గౌరవ వందనం సమర్పించారు.

తృణమూల్‌లో ముదిరిన ఆధిపత్య పోరు

- ఎన్నికల సంఘం ముందు పార్టీపై హక్కు కోరిన తిరుగుబాటు వర్గం
- బహిష్కరించిన నేతలకు ఈసీ ఎలా అవకాశం ఇచ్చిందని మమత వర్గం ఆక్షేపణ
- ఈ నెల 6లోగా ఇరువర్గాల వాదనలు సమర్పించాలని ఆదేశం

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో ఆధిపత్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. పార్టీపై తమకే హక్కు ఉందంటూ తిరుగుబాటు నేత రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని వర్గం గురువారం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)ని కలిసి తమ వాదనలు వినిపించింది. మరోవైపు, పార్టీ నుంచి బహిష్కరించిన నాయకులకు ఎన్నికల సంఘం అపాయింట్‌మెంట్ ఇవ్వడంపై మమతా బెనర్జీ వర్గం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ వాదనలను ఎన్నికల సంఘం ఓర్పుతో విన్నదని, త్వరలోనే తగిన నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జూన్ 22న కోల్‌కతాలో పార్టీ నియమావళి ప్రకారం ప్రత్యేక సంస్థాగత సమావేశం నిర్వహించిన అనంతరం ఎన్నికల సంఘానికి సమాచారం ఇచ్చి భేటీకి సమయం కోరామని తెలిపారు. అసలైన ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ (ఏఐటీసీ) తమదేనని, పార్టీ ఎమ్మెల్యేలలో మూడింట రెండొంతుల మంది, కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా పరిషత్ సభ్యుల మద్దతు తమకు ఉందని రితబ్రత బెనర్జీ పేర్కొన్నారు. తమ పోరాటం వ్యక్తి ఆరాధన, కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకమని, బీజేపీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

కమిషన్‌తో భేటీకి అవకాశం ఎలా?

ఇదిలా ఉండగా, మమతా బెనర్జీ వర్గానికి చెందిన సీనియర్ నేతలు సౌగత రాయ్, సాగరికా ఘోష్ ఎన్నికల సంఘం తీరును ప్రశ్నించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరఫున అధీకృత సంతకదారులు మాత్రమే ఈసీని కలిసే అవకాశం ఉందని, అలాంటప్పుడు పార్టీ నుంచి బహిష్కరణకు గురైన వ్యక్తికి పూర్తి కమిషన్‌తో భేటీకి అవకాశం ఎలా కల్పించారని ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ ప్రమేయం ఉందని సౌగత రాయ్ ఆరోపించారు. పార్టీ ఎంపీ మహువా మొయిత్రా కూడా తిరుగుబాటు వర్గంపై విమర్శలు గుప్పించారు. అయితే ఆమె వ్యాఖ్యలను రితబ్రత బెనర్జీ ఖండిస్తూ, అదే అహంకార ధోరణి పార్టీ పతనానికి కారణమైందని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధీకృత సంతకదారులు, సంస్థాగత ఎన్నికలకు సంబంధించిన ఇరువర్గాల వాదనలు, ప్రతివాదాలను జులై 6 సాయంత్రం 5.30 గంటలలోగా సమర్పించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. పార్టీ పేరు, ఎన్నికల గుర్తు, సంస్థాగత నిర్మాణంపై తుది నిర్ణయం ఈసీ తీసుకోనుంది.

రష్యాకు భారత రక్షణ ఎగుమతులు

- నాలుగు కంపెనీలోపై యూఎస్ నిషేధం ఎత్తివేత
- గేలాక్సీ బేరింగ్స్ సంస్థపై, శౌర్య ఏరోనాటిక్స్‌పై ఆంక్షలు

వాషింగ్టన్ : రష్యాకు రక్షణ సాంతికతను, యంత్ర పరికరాలను సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలతో గతంలో నాలుగు భారత కంపెనీలపై విధించిన ఆంక్షలను అమెరికా తాజాగా తొలగించింది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఆర్‌ఆర్‌జీ ఇంజనీరింగ్ టెక్నాలజీస్, లోశ్ మెషీన్స్ సంస్థలు డా ఉన్నాయి. వీటితో పాటు అహ్మదాబాద్‌కు చెందిన గేలక్సీ బేరింగ్స్, ఢిల్లీకి చెందిన శౌర్య ఏరోనాటిక్స్ కంపెనీలపై ఆంక్షలను అమెరికా తొలగించింది. యుద్ధ పరికరాల తయారీకి వాడే మైక్రోఎలక్ట్రానిక్స్ పరికరాలను రష్యాకు చెందిన ఆర్టెంక్స్ కంపెనీకి సరఫరా చేసిందని ఆర్‌ఆర్‌జీ ఇంజనీరింగ్ టెక్నాలజీస్ సంస్థపై, రక్షణ పరికరాల తయారీకి అవసరమైన యంత్రాలను సరఫరా చేసిందని లోశ్ మెషీన్స్ సంస్థపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇక, ఆయుధాల తయారీలో ఉపయోగించే రోలర్ బేరింగ్‌లను రష్యాకు సరఫరా చేస్తున్నారని గేలాక్సీ బేరింగ్స్ సంస్థపై, రాడార్, నావిగేషన్ పరికరాలను విక్రయిస్తున్నారని శౌర్య ఏరోనాటిక్స్‌పై ఆంక్షలు విధించారు.

ఇప్పట్లో పెట్రో ధరలను తగ్గించలేం

కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ

న్యూఢిల్లీ : పెంచినే పెట్రో ధరలను ఇప్పట్లో తగ్గించే ఉద్దేశ్యం లేదని ంద్రం స్పష్టం చేసింది. ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఇప్పటికీ పెద్ద మొత్తంలో నష్టాలు చవిచూస్తున్నా యని ంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ అన్నారు. జూన్ 30 వరకు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై రూ.74,781 కోట్ల మేర నష్టం చవిచూసినట్లు వెల్లడించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ.. పాత డ్రాయిల్‌నే ఇప్పటికీ ప్రాసెస్ చేస్తుండడం ఇందుకు కారణమన్నారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'పెట్రో ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి రెండు నెలల ముందే ముడి చమురును ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు కొనుగోలు చేస్తాయి. రెండు నెలల ముందు నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుంది. అంటే ఇప్పుడు ప్రాసెస్ చేస్తున్న ముడి చమురు ఏప్రిల్ లేదా మే నెలలో కొన్నది. అప్పట్లో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు చాలా అధికంగా ఉన్నాయి. అమెరికా–ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరాక ముడి చమురు ధరలు దిగొచ్చాయని హర్దీప్ సింగ్ పురి వివరించారు. దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఎప్పుడు తగ్గిస్తారు? అని విలేకరులు ప్రశ్నించగా.. రాబోయే కొన్ని వారాల పాటు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు అది సమంజసమైన ప్రశ్న అవుతుందంటూ పురీ పేర్కొన్నారు.

తిరుచ్చి ఉప ఎన్నికపై వీడని ఉత్కంఠ

- పోటీ నుంచి తప్పుకున్న లారెన్స్
- నటి త్రిష పోటీ చేస్తారంటూ ప్రచారం

చెన్నై : కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష పేరు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెడతారని ప్రచారం సాగుతోంది. తిరుచ్చి ఉపఎన్నికలో అధికార పార్టీ తరపున బరిలో నిలుస్తారా? అనే చర్చలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రచారానికి ప్రధాన కారణం హీరో, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ తీసుకున్న నిర్ణయమే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ విజయం సాధించారు. అనంతరం తిరుచ్చి స్థానానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. మొదట ఈ స్థానంలో రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆయన డా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చాయి. అయితే చివరి నిమిషంలో ఆయన పోటీ నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు తిరుచ్చి అభ్యర్థి ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో త్రిష పేరు తెరపైకి వచ్చింది. విజయ్‌కు సన్నిహితురాలిగా పేరున్న త్రిషను రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన ఉందా? ఆమె ఉపఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు తమిళ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు త్రిష గానీ, ముఖ్యమంత్రి విజయ్ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం అంతా ఊహాగానాల పరిమితమైంది. అయినప్పటికీ త్రిష రాజకీయ అరంగేట్రంపై తమిళనాట ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. అధికారిక ప్రకటన వస్తేనే ఈ వార్తలకు పూర్తి స్పష్టత రానుంది. ఇక సినిమాల విషయానికి వస్తే త్రిష ప్రస్తుతం సినిమాలతోను బిజీగా ఉంది. ఇటీవల కరుప్పు చిత్రంతో పెద్ద హిట్ కొట్టిన త్రిష ఇప్పుడు చిరంజీవి విశ్వంభర సినిమాతో సందడి చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు పలు చిత్రాలకి సైన్ చేసింది. ఈ వయస్సులోను త్రిష వరుస అవకాశాలు అందిపుచ్చుకోవడం , అలానే మంచి హిట్స్ దక్కించుకోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.

కర్ణాటకలో ఘోర ప్రమాదం

- క్వారీలో కార్మికులపై దొర్లిపడ్డ బండరాయి
- ఏడుగురు కార్మికుల దుర్మరణం
- ఘటనపై ముఖ్యమంత్రి శివకుమార్ దిగ్భ్రాంతి

బెంగళూరు : కర్ణాటకలో ఘర ప్రమాదం చోటు చేసుకుంది. బెంగళూరు దక్షిణ తాలూకాలోని మదపట్టణంలో గురువారం భారీ బండరాయి కార్మికులపై పడటంతో ఏడుగురు కార్మికులు మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఓ స్టోన్ క్రషర్ కంపెనీలో లీలు పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులను బిహార్‌కు చెందిన వలస లీలుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో క్వారీలో సుమారు 15 నుంచి 20 మంది కార్మికులు ఉన్నారని వారు తెలిపారు. కొత్త క్రషర్ యూనిట్ ఏర్పాటు కోసం దాదాపు 100 అడుగుల ఎత్తులో ఒక హిటాచీ యంత్రం పని చేస్తోందని పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఒక పెద్ద బండరాయి జారి కింద ఉన్న కార్మికులపై పడిందని పోలీసులు వివరించారు. దీంతో ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. క్షతగాత్రులను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. శిథిలాలను తొలగించి చిక్కుకుపోయిన కార్మికులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై సునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. క్వారీలో నిర్లక్ష్యం లేదా భద్రతా నిబంధనల ఉల్లంఘన జరిగిందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంపై కర్ణాటక సీఎం శివకుమార్ స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేరాలని, వారి కుటుంబాలకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి లభించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల భద్రత, రక్షణ అనేది క్వారీ యజమానుల బాధ్యత అని ముఖ్యమంత్రి నొక్కిచె ప్పారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు తేలిన క్వారీలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని సీఎం శివకుమార్ హెచ్చరించారు.

అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

తొలి బృందానికి చందర్‌కోట్ వద్ద స్వాగతం

శ్రీనగర్ : హిమాలయాల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ హిమలింగ దర్శన యాత్ర ప్రారంభమైంది. క్షేత్ర దర్శనానికి బాల్తాల్ రూట్ లో వెళ్తున్న భక్తుల తొలి బృందానికి జమ్మూ–శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాంబన్ జిల్లా యంత్రాంగం, సివిల్ సొసైటీ సభ్యులు, వివిధ సంస్థలు భక్తులకు ఆత్మీయ ఆతిథ్యంతో స్వాగతం పలికాయి. అంతకుముందు, జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ వార్షిక యాత్ర కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులను స్వాగతించిన వారిలో డీఐజీ సర్గున్ శుక్లా, రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ అలియాస్ ఖాన్, ఎస్ఎస్పీ అరుణ్ గుప్తా, ట్రాఫిక్ ఎస్ఎస్పీ రాజా ఆదిల్ హవూద్ సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తర్వాత, భక్తులు బస చేసే మొదటి ప్రధాన కేంద్రం చందర్‌కోట్. ఈ పవిత్ర యాత్ర సాఫీగా, సురక్షితంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది. చందర్‌కోట్ లంగర్ సైట్ వద్ద భక్తులకు అవసరమైన వసతులు, భోజన సదుపా యాలను సిద్ధం చేశారు. పోలీస్, ఆర్మీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ , ట్రాఫిక్ పోలీస్, ఆరోగ్య శాఖ, సర్వీసెస్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి సిద్ధం

- ఐఓసీ కొత్త ఎంపిక విధానానికి అనుగుణంగా ముందుకు
- 2029 మధ్యలో ఆతిథ్య దేశం ఎంపిక
- గుజరాత్ ప్రభుత్వం, భారత ఒలింపిక్ సంఘం సంయుక్తంగా ప్రయత్నాలు

న్యూఢిల్లీ: 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం దక్కించుకునేందుకు భారత్ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) రూపొందించిన కొత్త ఆతిథ్య ఎంపిక విధానానికి అనుగుణంగా ముందుకు సాగేందుకు విశ్వాసంగా ఉన్నట్లు కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఐఓసీతో ప్రభుత్వ స్థాయిలో నేరుగా కాకుండా వివిధ మార్గాల ద్వారా తమ వాదనను బలంగా వినిపించనున్నట్లు వెల్లడించాయి. భారత్ 2024లో అహ్మదాబాద్‌లో 2036 ఒలింపిక్స్ నిర్వహించేందుకు ఆసక్తి వ్యక్తం చేస్తూ అధికారిక లేఖ సమర్పించింది. అయితే 2025లో ఐఓసీ కొత్త అధ్యక్షురాలు కిర్స్టీ కోవెంట్రీ ఆతిథ్య ఎంపిక విధానాన్ని పునఃసమీక్షించేందుకు వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయడంతో ఎంపిక ప్రక్రియ నిలిపివేయబడింది. ఇటీవల ఐఓసీ సమావేశంలో సవరించిన కొత్త విధానానికి ఆమోదం లభించింది. కొత్త విధానం ప్రకారం 2027లో ఆసక్తి గల దేశాలు 'స్ట్రాటజిక్ డైలాగ్' దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో ఆర్థిక హామీలు, వ్యయ నియంత్రణ, ప్రాజెక్టుల పూర్తి గడువులు తదితర అంశాలపై స్పష్టమైన ప్రణాళికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రస్తుతం భారత్ 'కంటిన్యూయస్ డైలాగ్' దశలో ఉంది. అనంతరం 2028లో 'టార్గెటెడ్ డైలాగ్' జరుగుతుంది. చివరకు 2029 మధ్యలో ఐఓసీ కార్యనిర్వాహక మండలి ప్రాధాన్య ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేసి, ఐఓసీ సమావేశం తుది ఆమోదం తెలపనుంది. ఈ ప్రక్రియలో భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ), గుజరాత్ ప్రభుత్వంతో కలిసి చర్చలను ముందుండి నడిపించనుంది. భవిష్యత్ ఆతిథ్య కమిషన్ ప్రతిపాదిత నగరాలను సందర్శించి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించనుంది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో భారత్‌కు ఖతార్ నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉండగా, టర్కీ, దక్షిణాఫ్రికా కూడా బరిలోకి దిగే అవకాశముంది.

వర్షాకాల సమావేశాల్లో సవరించిన యాంటీ డోపింగ్ బిల్లు అథ్లెట్లకు నిషేధిత ఔషధాల సరఫరా, అక్రమ రవాణాను నేరంగా పరిగణించేలా సవరించిన జాతీయ యాంటీ డోపింగ్ బిల్లును ఈ నెల 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో బిల్లును ప్రస్తుత సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. కొత్త సవరణల ప్రకారం నిషేధిత మందులను తెలిసీ అథ్లెట్లకు సూచించిన వైద్యులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ ఇప్పటికే నిషేధిత ఔషధాల వ్యవస్థీకృత సరఫరాను నేరంగా ప్రకటించడం అవసరమని పలుమార్లు స్పష్టం చేశారు. గత మూడు సంవత్సరాలుగా ప్రపంచ యాంటీ డోపింగ్ సంస్థ (వాడా) డోపింగ్ ఉల్లంఘనల జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉండటం ఈ సవరణలకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. 2018లో ప్రతిపాదించిన బిల్లులో నిషేధిత పదార్థాల సరఫరాదారులకు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.2 లక్షల జరిమానా ప్రతిపాదించినప్పటికీ, 2022లో ఆమోదించిన చట్టంలో ఆ నిబంధనలను తొలగించారు. ఇప్పుడు మరింత కఠిన నిబంధనలతో సవరించిన బిల్లును తీసుకురానున్నారు.

ఆగస్టులో శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్

కొలంబో: భారత్–శ్రీలంక మధ్య జరిగే రెండు టెస్టుల సిరీస్ షెడ్యూల్‌ను శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) గురువారం ప్రకటించింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో భాగంగా జరిగే ఈ సిరీస్‌లో తొలి టెస్టు ఆగస్టు 15 నుంచి 19 వరకు గాలే అంతర్జాతీయ స్టేడియంలో, రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి 27 వరకు కొలంబోలోని ఎస్ఎస్‌సీ మైదానంలో జరుగుతాయి. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో భారత్ ఐదో స్థానంలో ఉండగా, శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. గతంలో రెండు సార్లు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరిన భారత్ ఇప్పటివరకు టైటిల్‌ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో ఇంగ్లాండ్‌లో 2–2తో సిరీస్‌ను సమం చేసిన భారత్, అనంతరం స్వదేశంలో వెస్టిండీస్‌పై సిరీస్ గెలిచింది. అయితే గత ఏడాది స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో వైట్‌వాష్‌కు గురికావడంతో స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొనే భారత బ్యాటర్ల సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో శ్రీలంక గడ్డపై అక్కడి స్పిన్నర్లను ఎదుర్కోవడం భారత జట్టుకు మరో కీలక పరీక్షగా మారనుంది. భారత్ చివరిసారిగా 2017లో శ్రీలంకలో టెస్టు సిరీస్ ఆడగా, అప్పట్లో మూడు టెస్టులను గెలిచి 3–0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఏడాది నవంబర్–డిసెంబర్‌లో భారత్ న్యూజిలాండ్‌లో కూడా రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది.

డబ్ల్యూపీఎల్‌లో ఆడే అవకాశం వచ్చినా వద్దనుకున్నా: మిథాలీ

న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఆడే అవకాశం వచ్చినప్పటికీ వ్యక్తిగత కారణాల వల్ల ఆ అవకాశాన్ని వినియోగించుకోలేదని భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ వెల్లడించారు. 2022 జూన్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సమయంలోనే డబ్ల్యూపీఎల్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయని, ఫ్రాంచైజీ తరఫున ఆడే అవకాశం ఉన్నప్పటికీ తాను స్వచ్ఛందంగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అయితే ఆ నిర్ణయంపై ఎలాంటి పశ్చాత్తాపం లేదని మిథాలీ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఒక డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీకి మెంటర్–కమ్–అడ్వైజర్‌గా, అలాగే ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌లో మహిళా క్రికెట్ వ్యవహారాల కన్సల్టెంట్‌గా పనిచేయడం ఎంతో సంతృప్తినిస్తోందని పేర్కొన్నారు.

మహిళా క్రికెట్ పరిణామాలకు ప్రత్యక్ష సాక్షిని

భారత్‌లో మహిళా క్రికెట్ అభివృద్ధిలో చోటుచేసుకున్న కీలక మార్పులను దగ్గరగా చూసే అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు మిథాలీ తెలిపారు. ఉమెన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఇంటర్నేషనల్ ఉమెన్స్ క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆడిన దశ నుంచి, మహిళా క్రికెట్ ఐసీసీ, బీసీసీఐ పరిధిలోకి వచ్చిన తర్వాతి మార్పులను ప్రత్యక్షంగా చూసిన అరుదైన క్రీడాకారిణుల్లో తాను ఒకరినని చెప్పారు. ఇలాంటి ప్రయాణాన్ని అనుభవించే అవకాశం అందరికీ దక్కదని, మహిళా క్రికెట్ నేటి స్థాయికి ఎదిగిన తీరు చూడటం తనకు గర్వకారణమని మిథాలీ పేర్కొన్నారు. 1973 నుంచి 2006 వరకు దేశంలో మహిళా క్రికెట్ కార్యకలాపాలను ఉమెన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించగా, 2006 నవంబర్‌లో ఆ సంస్థ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)లో విలీనమైన విషయం తెలిసిందే.

టీ20 క్రికెట్‌కు తిరుగులేదు

- వన్డేల భవిష్యత్తుపై సందేహమే
- ఒలింపిక్స్‌లో క్రికెట్ విస్తరణకు యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ దోహదం
- ప్రపంచవ్యాప్తంగా ఆట అభివృద్ధికి పొట్టి ఫార్మాటే కీలకం
- భారత మాజీ స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్

న్యూఢిల్లీ: టీ20 క్రికెట్ భవిష్యత్తులోనూ బలంగా కొనసాగు తుందని, అయితే వన్డే ఫార్మాట్ భవిష్యత్తుపై మాత్రం తనకు సందేహాలున్నాయని భారత మాజీ స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డారు. యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్) ప్రారంభాన్ని పురస్కరించుకుని గురువారం మాట్లాడిన ఆయన, ఈ లీగ్ ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ విస్తరణ లో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. డబ్లిన్ గార్డియన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్న అశ్విన్, 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈటీపీఎల్ వంటి లీగ్‌లు ఆటను కొత్త దేశాలకు తీసుకెళ్లేందుకు వేదికగా నిలుస్తా యని పేర్కొన్నారు. క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలం టే పొట్టి ఫార్మాట్‌పైనే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అశ్విన్ అన్నారు. ఒలింపిక్స్‌లో స్థిరపడాలంటే తక్కువ సమ యంలో ముగిసే టీ20 ఫార్మాట్ అత్యంత అనుకూలమని, ఏడాది పొడవునా జరిగే ఫ్రాంచైజీ లీగ్‌లకు కూడా ఇది బలమై న పునాది అవుతుందని చెప్పారు. టీ20 క్రికెట్ దీర్ఘకాలం కొనసాగుతుందని తనకు నమ్మకం ఉందని, అయితే వన్డే క్రికెట్ భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పలేనని వ్యాఖ్యానించారు.

ఐర్లాండ్ క్రికెట్‌కు తోడ్పాటు

డబ్లిన్ ఫ్రాంచైజీ ద్వారా ఐర్లాండ్ క్రికెట్ అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలని భావిస్తున్నట్లు అశ్విన్ తెలిపారు. జట్టును విజయవంతంగా తీర్చిదిద్దడంతో పాటు స్థానిక ఆటగాళ్లకు మెరుగైన అవకాశాలు, అనుభవం కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. స్కాట్లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్‌కు చెందిన క్రికెటర్ల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ లీగ్ వేదికగా నిలవాలని తాము కోరుకుంటున్నామని వెల్లడించారు. జట్టు యజమాని రాహుల్ ద్రావిడ్‌తో జరిగిన తొలి చర్చల్లోనే స్థానిక ఆటగాళ్ల అభివృద్ధికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఏ ఫార్మాట్‌లోనైనా పరిస్థితులకు అనుగుణంగా ఆటను మార్చుకోవడమే విజయానికి కీలకమని అశ్విన్ పేర్కొన్నారు. ఇటీవల భారత్–ఐర్లాండ్ టీ20 సిరీస్‌లో పరిస్థితులు మ్యాచ్‌ల తీరును ఎలా ప్రభావితం చేశాయో అందుకు ఉదాహరణ అని చెప్పారు.

ఈటీపీఎల్‌లో ఇంగ్లండ్ స్టార్‌లు రావాలి: స్టీవ్ వా

ఆమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్ సహ యజమాని స్టీవ్ వా మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇంగ్లండ్‌కు చెందిన ప్రముఖ టీ20 ఆటగాళ్లు కూడా ఈటీపీఎల్‌లో పాల్గొంటే లీగ్‌కు మరింత గుర్తింపు వస్తుందని అన్నారు. అయితే ప్రస్తుతం తమ ప్రధాన లక్ష్యం యూరప్‌లో ఇప్పటివరకు తగిన అవకాశాలు దక్కని యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీయడమేనని చెప్పారు. మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న ఈ లీగ్ నాణ్యతను ప్రపంచం గుర్తిస్తుందని, ఒకసారి విజయవంతంగా నిలదొక్కుకుంటే భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్టార్ ఆటగాళ్లు ఇందులో చేరే అవకాశాలు ఉంటాయని స్టీవ్ వా ఆశాభావం వ్యక్తం చేశారు.

Business బిజినెస్

సెన్సెక్స్ 579 పాయింట్ల జంప్

- ముడిచమురు ధరల తగ్గుదల, ఐటీ షేర్ల కొనుగోళ్లతో మార్కెట్‌కు ఊపు
- నిఫ్టీ 24,175 వద్ద ముగింపు
- ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లకు భారీ డిమాండ్

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం, భౌగోళిక ఉద్రిక్తతలు సడలడం, ఐటీ దిగ్గజాల షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో గురువారం సూచీలు దాదాపు ఒక శాతం మేర ఎగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 579.48 పాయింట్లు (0.75 శాతం) లాభపడి 77,502.12 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో గరిష్ఠంగా 656.29 పాయింట్లు ఎగిసి 77,578.93ను తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 169.85 పాయింట్లు (0.71 శాతం) పెరిగి 24,175.70 వద్ద స్థిరపడింది.

ఐటీ షేర్ల జోరు

సెన్సెక్స్‌లో ఇన్ఫోసిస్ 5.64 శాతం ఎగిసి అగ్రస్థానంలో నిలిచింది. టెక్ మహీంద్రా 4.32 శాతం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 4.28 శాతం, హెచ్‌సీఎల్ టెక్ 4.12 శాతం చొప్పున లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్, టైటాన్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు కూడా లాభాల బాట పట్టాయి. మరోవైపు లార్సన్ అండ్ టుబ్రో, మారుతి సుజుకి, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర 1.45 శాతం తగ్గి బ్యారెల్‌కు 70.53 డాలర్లకు చేరుకోవడం మార్కెట్‌కు ఊరటనిచ్చింది.

అలాగే భారత్–జపాన్ మధ్య కుదిరిన ఆర్థిక భాగస్వామ్యం, కృత్రిమ మేధ (ఏఐ), రక్షణ సాంకేతికత, ఇంధన భద్రత రంగాల్లో కీలక ఒప్పందాలు కూడా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచాయి.

బ్యాంకింగ్‌లో లాభాల స్వీకరణ

ఐటీ షేర్ల పుంజుకోవడం మార్కెట్‌కు ప్రధాన బలంగా నిలిచినా, బ్యాంకింగ్ రంగంతో పాటు కొన్ని హెవీవెయిట్ షేర్లలో లాభాల స్వీకరణ కారణంగా సూచీల పెరుగుదల కొంత మేర పరిమితమైందని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు.

> 026–27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల రుణాల పంపిణీ గణనీయంగా పెరిగింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మొత్తం రుణాలు 13 శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) రుణాలు 19 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఈ మేరకు బ్యాంకులు గురువారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించాయి. పీఎన్‌బీ రుణాలు రూ.12.75 లక్షల కోట్లు పీఎన్‌బీ మొత్తం రుణాలు గత ఏడాది ఇదే కాలంలోని రూ.11.29 లక్షల కోట్ల నుంచి రూ.12.75 లక్షల కోట్లకు పెరిగాయి. మొత్తం డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ.17.24 లక్షల కోట్లకు చేరగా, బ్యాంకు మొత్తం వ్యాపారం (రుణాలు, డిపాజిట్లు కలిపి) 10 శాతం పెరిగి రూ.29.99 లక్షల కోట్లకు చేరుకుంది.

భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు

- స్టార్టప్ ఎకోసిస్టమ్, గిఫ్ట్ సిటీలోని అవకాశాలను వివరించిన ఆర్థిక మంత్రి నిర్మలా
- ఫ్రాన్స్‌లో ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీ
- బీఎన్‌పీ పరిబాస్, ఫ్లయింగ్ వేల్స్ ప్రతినిధులతో పెట్టుబడులు, బ్యాంకింగ్, తయారీ రంగాలపై చర్చలు



న్యూఢిల్లీ/పారిస్: భారత్‌లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో నాలుగు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా గురువారం ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకింగ్ సంస్థ బీఎన్‌పీ పరిబాస్, రవాణా సాంకేతిక సంస్థ ఫ్లయింగ్ వేల్స్ ప్రతినిధులతో ఆమె విడివిడిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత పెట్టుబడి వాతావరణం, స్టార్టప్ ఎకోసిస్టమ్, ఆర్థిక సంస్కరణలపై వివరించారు. ఫ్లయింగ్ వేల్స్ అధ్యక్షుడు సెబాస్టియన్ బౌగాన్‌తో జరిగిన సమావేశంలో భారత్‌లో సంస్థ కార్యకలాపాల విస్తరణకు ఆసక్తి చూపడాన్ని నిర్మలా స్వాగతించారు. ఇలాంటి సంస్థలకు భారత్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలతో పాటు దేశంలోని చురుకైన స్టార్టప్ ఎకోసిస్టమ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ సందర్భంగా బౌగాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అమలు చేస్తున్న పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులు, ఎయిర్‌షిప్ సాంకేతికత వినియోగంపై వివరించారు. భూపరివేష్టిత ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధికి, సరుకు రవాణాలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని తెలిపారు. భారత్‌ను కీలక తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తూ పూర్తి తయారీ వ్యవస్థను ఇక్కడే ఏర్పాటు చేయాలన్న ఉద్దేశాన్ని కూడా వెల్లడించారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో నౌకలు, విమానాల లీజింగ్, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఆపరేషన్స్ (ఎంఆర్‌వో) రంగాల్లో అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాల ప్రాధికార సంస్థ (ఐఎఫ్ఎస్‌సీఏ) కల్పిస్తున్న అవకాశాలను ఫ్లయింగ్ వేల్స్ వినియోగించుకోవచ్చని నిర్మలా సీతారామన్ సూచించారు.

గ్లోబల్ పెట్టుబడిదారుల విశ్వాసం

బీఎన్‌పీ పరిబాస్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, కార్పొరేట్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ బ్యాంకింగ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ యాన్ జెరార్డిన్‌తో జరిగిన సమావేశంలో భారత ఆర్థిక రంగంపై చర్చించారు. భారత్ విశ్వసనీయ పెట్టుబడి గమ్యస్థానంగా మారిందని, అంతర్జాతీయ నిధుల సంస్థలు దేశంపై ఆసక్తి చూపుతున్నాయని జెరార్డిన్ పేర్కొన్నారు. అలాగే భారత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) వ్యవస్థను ప్రశంసించారు. 'వికసిత్ భారత్–2047' లక్ష్యాల దిశగా బ్యాంకింగ్ రంగంపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్మలా తెలిపారు. ఆ కమిటీకి అవసరమైన సూచనలు ఇవ్వాలని జెరార్డిన్‌ను కోరారు. భారత బ్యాంకింగ్ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అకౌంట్ అగ్రిగేటర్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆమె వివరించారు.

క్రిప్టో కరెన్సీలు ఆర్థిక వ్యవస్థకు ముప్పు

- ఉగ్రవాద నిధులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వినియోగించే ప్రమాదం
- భారత్‌లో ప్రస్తుత పరిస్థితుల్లో చట్టబద్ధత ఇవ్వొద్దు
- పార్లమెంటరీ కమిటీకి స్పష్టం చేసిన ఆర్‌బీఐ

న్యూఢిల్లీ: క్రిప్టో కరెన్సీలు సహా వర్చువల్ డిజిటల్ ఆస్తులు (వీడీఏలు) భారతలాంటి అభివృద్ధి చెందుతున్న దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా మారే అవకాశం ఉందని భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) స్పష్టం చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో వీటికి దేశంలో చట్టబద్ధత కల్పించరాదని పార్లమెంటరీ స్థాయి ఆర్థిక వ్యవహారాల కమిటీకి వెల్లడించింది. బీజేపీ ఎంపీ భర్తృహరి మహతాబ్ అధ్యక్షతన గురువారం సమావేశమైన పార్లమెంటరీ స్థాయి ఆర్థిక వ్యవహారాల కమిటీ 'వర్చువల్ డిజిటల్ ఆస్తులు–భవిష్యత్ కార్యాచరణ' అంశంపై ఆర్‌బీఐ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా వీడీఏల వల్ల ఎదురయ్యే ప్రమాదాలపై ఆర్‌బీఐ తన అభిప్రాయాన్ని వెల్లడించినట్లు సమావేశానికి సంబంధించి న వర్గాలు తెలిపాయి. డిజిటల్ ఆస్తులను ఉగ్రవాద కార్యకలాపాలకు నిధుల సమీకరణ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వినియోగించే అవకాశం ఉందని ఆర్‌బీఐ హెచ్చరించింది. విదేశీ సంస్థల ద్వారా జరిగే క్రిప్టో లావాదేవీలను పర్యవేక్షించడం నియంత్రణ సంస్థలకు అత్యంత క్లిష్టమని పేర్కొంది. చైనా, ఖతార్ వంటి దేశాలు క్రిప్టో కార్యకలాపాలను పూర్తిగా నిషేధించాయని, యూరప్‌లో మాత్రం అత్యంత కఠిన నియంత్రణలతో అనుమతిస్తున్న ట్లు ఆర్‌బీఐ కమిటీకి వివరించింది.

సమగ్ర చట్టం అవసరం: ఐసీఏఐ

ఈ సమావేశంలో భారత చార్టర్డ్ అకౌంటెంట్స్ సంస్థ (ఐసీఏఐ) ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. వర్చువల్ డిజిటల్ ఆస్తులపై సమగ్ర చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. వీడీఏలకు సంబంధించిన అకౌంటింగ్, ఆడిటింగ్, గుర్తింపు, విలువ నిర్ణయం, ఆర్థిక నివేదికల్లో ప్రదర్శన, వెల్లడింపు అంశాలపై మార్గదర్శకాలు రూపొందించేందుకు ఐసీఏఐ పరిశోధనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

ఆర్‌బీఐ అభిప్రాయమే కమిటీకి స్పష్టం

సమావేశం అనంతరం కమిటీ చైర్మన్ భర్తృహరి మహతాబ్ మాట్లాడు తూ, భారత్‌లో వర్చువల్ డిజిటల్ ఆస్తులకు చట్టబద్ధత ఇవ్వడాన్ని ఆర్‌బీఐ వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం వీడీఏలకు సంబంధించిన అంశాలను కమిటీ పరిశీలిస్తోందని కూడా తెలిపారు.

సైకలాజికల్ డ్రామాపై ఆసక్తి

టాలీవుడ్ నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్న సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' చిత్రానికి సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సమర్పణలో జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్ర ట్రైలర్‌కు మహేష్ బాబు స్వయంగా వాయిస్ ఓవర్ అందించడం విశేషంగా మారింది. "నాటకానికి లాజిక్ ఉండదు.. కానీ నాటకానికి మాయ తోడైతే అది లాజిక్‌గా మారిపోతుంది" అంటూ మహేష్ బాబు అందించిన గంభీరమైన వాయిస్ ఓవర్ ట్రైలర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒక వ్యక్తి చనిపోవాల్సిన సమయాన్ని దాటి ఏడాది పాటు ఎలా జీవించాడు? ఒక చిన్న అనుమానం ఒక మనిషి జీవితాన్ని, అతని విధిని ఎలా మార్చేసింది? అనే ఆసక్తికర అంశాలతో ట్రైలర్‌ను రూపొందించారు. తెలుగు ప్రేక్షకులు ఇప్పటివరకు చూడని కొత్త తరహా అనుభూతిని ఈ చిత్రం అందించబోతోందని ట్రైలర్ ద్వారా సంకేతాలు కనిపిస్తున్నాయి. చివరి దశ లివర్ క్యాన్సర్‌తో మరణానికి చేరువై, అద్భుతరీతిలో ప్రాణాలతో బయటపడిన వ్యక్తి 'రామప్ప' అలియాస్ 'రావు బహదూర్' పాత్రలో సత్యదేవ్ తన నటనతో ఆకట్టుకున్నట్లు ట్రైలర్‌లో కనిపిస్తోంది. డార్క్ కామెడీ, సస్పెన్స్, మ్యాజికల్ రియలిజం అంశాల మేళవింపుతో రూపొందిన ఈ ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. స్మరణ్ సాయి అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, కార్తీక్ పర్మార్ అందించిన విజువల్స్ చిత్ర స్థాయిని మరింత పెంచినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్ మెంట్స్, ఎవస్ మూవీస్ బ్యానర్లపై చింత గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిత్రంలో వికాస్ ముప్పాళ్ల, దీపా థామస్, బాల పరాశర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'రావు బహదూర్' చిత్రం జులై 3న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

'వారణాసి' షూటింగ్ కీలక దశ పూర్తి

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'వారణాసి'పై ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఫ్రాన్స్‌లో నిర్వహించిన 'ఆర్ఆర్ఆర్' రీ–రిలీజ్ కార్యక్రమంలో పాల్గొన్న రాజమౌళి ఈ చిత్ర పురోగతిపై స్పందించారు. సినిమా ప్రధాన యాక్షన్ ఎపిసోడ్స్ షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, ప్రస్తుతం సుమారు 80 రోజుల టాకీ పార్ట్‌తో పాటు చిన్నపాటి బ్యాలెన్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉందని వెల్లడించారు. నిర్మాత పక్కనే ఉండటంతో ఎక్కువ వివరాలు చెప్పలేనని సరదాగా వ్యాఖ్యానించిన ఆయన, ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి పూర్తి షూటింగ్‌ను ముగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహేష్‌బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంకా చోప్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తం గా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. చిత్ర కథాంశానికి సంబంధించి వస్తున్న ప్రచారం ప్రకారం, ఇది శివభక్తుడి చుట్టూ తిరిగే టైమ్ ట్రావెల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కుతోంది. విశ్వంలోనే అత్యంత శక్తివంతమైన ఓ అద్భుత వస్తువును అన్వేషించే శతాబ్దాల ప్రయాణం ఈ చిత్ర ప్రధాన కథ గా ఉండనుందని తెలుస్తోంది. ఇందులో మహేష్‌బాబు 'రుద్ర' పాత్రలో నటించడంతో పాటు ప్రత్యేక ఎపిసోడ్‌లో 'శ్రీరాముడు' పాత్రలో కూడా కనిపించను న్నట్లు సమాచారం. అలాగే ప్రియాంకా చోప్రా 'మందాకిని' పాత్రలో, పృథ్వీరాజ్ సుకుమా రన్ 'కుంభ' అనే నెగెటివ్ షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదలవుతుందని వార్తలు వచ్చిన ప్పటికీ, రాజమౌళి దీనిపై స్పష్టత ఇస్తూ 'వారణాసి' రెండు భాగాలుగా కాకుండా సుమారు మూడు గంటల నిడివి గల ఒకే భారీ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రానుందని పేర్కొన్నారు. మరోవైపు 'బాహుబలి–3'పై సినీ పరిశ్రమలో చర్చ కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం తన పూర్తి దృష్టి 'వారణాసి'పైనే ఉందని, 2027 విడుదల లక్ష్యంగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని సమాచారం.

నేనూ వేధనకు గురయ్యా!

'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లో అడుగుపెట్టి, ఇటీవల 'డ్రాగన్' సినిమాతో దక్షిణాది సినీ పరిశ్రమలో క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న 'కయాదు లోహర్' తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ నటి, స్కూల్ రోజుల్లో తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. బయటకు తాను చాలా సైలెంట్‌గా, సాఫ్ట్‌గా కనిపించినప్పటికీ, అన్యాయం జరిగితే మాత్రం తనలో కోపం ఒక్కసారిగా బయటపడుతుందని చెప్పారు. పదో తరగతి చదువుతున్న సమయంలో ఇంటికి సమీపంలోని ట్యూషన్‌కు ప్రతిరోజూ వెళ్లేదాన్నని, ఆ సమయంలో మార్గమధ్యంలో కొందరు అబ్బాయిలు తరచూ వేధించేవారని తెలిపారు. మొదటి రెండు రోజులు వాటిని పట్టించుకోకుండా మౌనంగా భరించానని, అయితే ఒక రోజు ఒక వ్యక్తి హద్దులు దాటి ప్రవర్తించడంతో తీవ్ర భయం, ఆవేదన, కోపం కలిసిపోయాయని పేర్కొన్నారు. ఆ పరిస్థితుల్లో తాను తీవ్ర ఆవేశానికి గురై స్పందించినట్లు చెప్పారు. అయితే ఇప్పుడు వెనక్కి తిరిగి చూస్తే హింస ఎప్పటికీ సరైన పరిష్కారం కాదని, ఎవరినైనా గాయపరచడం తప్పేనని అంగీకరించారు. ఆ సమయంలో ఎదురైన మానసిక ఒత్తిడి, భయం కారణంగానే అలా స్పందించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఆడపిల్లలు ఎదుర్కొనే వేధింపుల సమస్యపై కయాదు చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

నేడు ప్రేక్షకుల ముందుకు 'ఆల్ఫా'

శివ్ రావైల్ దర్శకత్వంలో అలియా భట్, శర్వరి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ చిత్రం 'ఆల్ఫా' విడుదలకు సిద్ధమైంది. జులై 3న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా తాజాగా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుంది. చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అయితే సినిమాలో కొన్ని మార్పులు చేయాలని చిత్రబృందానికి సూచనలు చేసింది. ముఖ్యంగా ద్వితీయార్థంలో వచ్చే కొన్ని సన్నివేశాల తీవ్రతను తగ్గించి వాటికి ప్రత్యామ్నా య దృశ్యాలను జోడించాలని సూచించింది. అలాగే ప్రథమార్థంలో ఉన్న ఒక డైలాగ్‌ను తొలగించడంతో పాటు మరో రెండు సంఘటనలకు సంబంధించిన విజువల్స్‌ను తగ్గించాలని ఆదేశించింది. అలాగే చిత్రంలో నటించిన బాలనటుడికి సంబంధించి తల్లిదండ్రుల అనుమతి పత్రాన్ని కూడా సమర్పించాలని సెన్సార్ బోర్డు ఆదేశించింది. ఈ సూచనల మేరకు చిత్రబృందం అవసరమైన మార్పులన్నీ పూర్తి చేసినట్లు సమాచారం. భారీ స్థాయిలో తెరకెక్కిన ఈ యాక్షన్ చిత్రం మొత్తం నిడివి 2 గంటల 20 నిమిషాల 48 సెకన్లుగా ఉంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తుండగా, హృతిక్ రోషన్ ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారు.

నాని.. కొత్త లుక్!

న్యాచురల్ స్టార్ నాని జులై నెల ప్రారంభం సందర్భంగా కొత్త ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ చిత్రాల్లో నాని లాంగ్ హెయిర్‌తో సరికొత్త లుక్‌లో కనిపించడంతో పాటు తనకు గాయమైనట్లు కూడా వెల్లడించాడు. ఆయన ఎడమ చేతి మోచేతికి బ్యాండేజ్ కట్టుకుని కనిపించడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోలను షేర్ చేస్తూ 'ధురంధర్' చిత్రంలోని ప్రముఖ డైలాగ్ "ఘాయల్ హూ... ఇస్లియే ఘాతక్ హూ" అంటూ క్యాప్షన్ జోడించాడు. అంటే గాయపడ్డాను కాబట్టే మరింత ప్రమాదకరంగా ఉంటాననే భావాన్ని నాని తన పోస్ట్ ద్వారా వ్యక్తం చేశాడు. తనకు గాయం అయినప్పటికీ యాక్షన్ సన్నివేశాల కోసం సిద్ధంగా ఉన్నాననే సంకేతాలను కూడా ఈ పోస్ట్ ద్వారా ఇచ్చాడు. ఈ ఆసక్తికర అప్‌డేట్‌తో జూలై నెలను ప్రారంభించిన నాని త్వరలోనే తన మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం.

'కాగితం పడవలు' చిత్రబృందానికి చిరంజీవి ప్రత్యేక అభినందనలు

కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ, అనంతరం చిత్ర నిర్మాతగా మారిన మెగా అభిమాని అంజనప్ప తనతో పాటు 45 మంది స్నేహితులు, 'కాగితం పడవలు' చిత్రబృంద సభ్యులతో కలిసి మెగాస్టార్ చిరంజీవిపై ఉన్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. "రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి" అంటూ చిరంజీవి ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, లక్షలాది మంది ప్రాణాలను కాపాడడంలో మెగా అభిమానులు ఎప్పుడూ ముందుంటా రని వారు మరోసారి నిరూపించారు. ఈ విషయం చిరంజీవి దృష్టికి చేరడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి సినిమా షూటింగ్‌లు, ఇతర సామాజిక కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ అంజనప్పతో పాటు చిత్రబృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ స్వయంగా ప్రత్యేక లేఖ పంపించారు. ఆ లేఖలో "ప్రియమైన అంజనప్ప, గాయత్రమ్మ, అలాగే 'కాగితం పడవలు' చిత్రబృంద సభ్యులకు.. మానవత్వాన్ని పరిమళింపజేస్తూ సమాజం పట్ల మీ బాధ్యతను చాటేలా చేపట్టిన రక్తదాన సేవా కార్యక్రమానికి నా హృదయపూర్వక అభినందనలు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో 'కాగితం పడవలు' చిత్రయూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 23 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం ఎంతో ఆనందంగా ఉంది. వైద్య కారణాలతో రక్తదానం చేయలేకపోయిన వారు కూడా ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో హాజరుకావడం ప్రశంసనీయమైన విషయం" అని పేర్కొన్నారు.

శ్రుతి హాసన్‌కు తగ్గుతున్న క్రేజ్!

నటి శ్రుతి హాసన్ సినీ ప్రయాణం ఎప్పుడూ ఎన్నో ఎత్తుపల్లాలతో సాగిన విషయం తెలిసిందే. ఇటీవల 'పెద్ది' చిత్రంలోని 'హల్లల్లా' పాటతో హీరో రామ్ చరణ్‌తో కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్న శ్రుతి, సినిమా విజయంతో మరోసారి తన 'గోల్డెన్ లెగ్' ఇమేజ్‌ను నిలబెట్టుకున్నారు. అయితే గత కొన్ని రోజులుగా టాలీవుడ్, కోలీవుడ్ సినీ వర్గాల్లో శ్రుతి హాసన్ కెరీర్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఆమె నటిస్తున్న చిత్రాల్లో ప్రధాన పాత్రలో ఉన్నప్పటికీ, తనతో పాటు కనిపించే ఇతర నటీమణులే ఎక్కువగా గుర్తింపు పొందుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణగా సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కూలీ'ను ప్రస్తావిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో శ్రుతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తున్నప్పటికీ, సినిమాలోని 'మోనికా బెలూచి' ప్రత్యేక గీతంతో పూజా హెగ్డే ఎక్కువగా చర్చనీయాంశంగా మారింది. ఆ పాటలో పూజా హెగ్డే స్టెప్పులు, గ్లామర్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సోషల్ మీడియా వేదికగా ఆమె పేరు విస్తృతంగా వినిపిస్తోంది. అలాగే 'పెద్ది' చిత్రంలో జాన్వీ కపూర్ పాత్ర చుట్టూ చర్చ ఎక్కువగా జరగడంతో శ్రుతి పాత్రకు ఆశించిన స్థాయిలో ఫోకస్ రాలేదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అడివి శేష్ నటిస్తున్న 'డెకాయిట్' చిత్రంలో తొలుత శ్రుతి హాసన్‌ను ఎంపిక చేసినప్పటికీ, ఆ తర్వాత మార్పులు జరిగినట్లు వార్తలు వినిపించాయి. కెరీర్ ప్రారంభంలో 'ఐరన్ లెగ్' అనే విమర్శలు ఎదుర్కొన్న శ్రుతి, అనంతరం వరుస విజయాలతో టాప్ హీరోయిన్ల జాబితాలో చోటు సంపాదించారు. వ్యక్తిగత జీవితంలో కూడా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. కమల్ హాసన్, సారిక విడిపోయిన తర్వాత కుటుంబ పరిస్థితుల్లో వచ్చిన మార్పులు, 2018లో ఎదుర్కొన్న ఆందోళన సమస్యల కారణంగా కొంతకాలం సినిమాలకు విరామం ఇచ్చారు. ఇలాంటి వ్యక్తిగత, వృత్తిపరమైన సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగుతున్న శ్రుతి హాసన్ ప్రస్తుతం 'సలార్–2'తో పాటు 'ఆకాశంలో ఒక తార' చిత్రాలపై ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఆమె కెరీర్ కొత్త మలుపు తీసుకుంటుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

అడ్వెంచర్ మూవీ 'నాగబంధం'

పౌరాణిక అంశాలు, ఫాంటసీ అడ్వెంచర్, థ్రిల్లింగ్ కథాంశంతో తెరకెక్కిన 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' సినిమా జులై 3న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. విడుదలకు ముందే ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడగా, ఇప్పుడు మేకర్స్ మరో ప్రత్యేక నిర్ణయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. సినిమా విడుదల రోజునే ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించేందుకు చిత్ర బృందం 'బై వన్ గెట్ వన్' ఆఫర్‌ను ప్రకటించింది. ఒక టికెట్ కొనుగోలు చేస్తే మరో టికెట్ ఉచితంగా అందించే ఈ స్కీమ్‌ను తొలి రోజు నుంచే అమలు చేస్తున్నారు. ఇటీవల బాలీవుడ్ సినిమాల్లో ఇలాంటి ప్రమోషనల్ ఆఫర్లు ఎక్కువగా కనిపిస్తుండగా, ఇప్పుడు తెలుగు సినిమాల్లో డా ఈ తరహా మార్కెటింగ్ వ్యూహాలు చోటుచేసుకోవడం ఆసక్తికరంగా మారింది. అయితే, ఈ ఆఫర్ వలం హిందీ వెర్షన్‌కు మాత్రమే వర్తిస్తుందని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు లేదా ఇతర భాషల వెర్షన్లకు ఈ సదుపాయం ఉండదు. 'నాగబంధం'ను అత్యంత భారీ నిర్మాణ విలువలతో రూపొందించారు. పౌరాణిక కథాంశానికి ఆధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దినట్లు మేకర్స్ చెబుతున్నారు. ఫాంటసీ ప్రపంచం, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని ప్రచార చిత్రాలు సూచిస్తున్నాయి. ఇప్పటి విడుదలైన టీజర్, ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అడ్వెంచర్ అంశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో సీనియర్ నటులు జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ, దక్ష నగర్కర్, రిషభ్ సాహ్నీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథలో ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు అభిషేక్ నామా రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. నాగబంధం' సినిమా కాదు... ఓ అనుభవం అన్నారు విరాట్‌కర్ణ. ఆయన కథానాయకుడిగా... అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కిన సినిమానే 'నాగబంధం'. ఓ నటుడిగా అందరి హృదయాల్లో స్థానం సంపాదించాలని ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేశా. ఇంత పెద్ద సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడికి రుణపడి ఉంటా. ఇందులో ప్రతిదీ ఓ అద్భుతంలా ఉంటుంది. మన భారతీయ సంస్కృతి, వారసత్వానికి జరిగే ఓ వేడుకలాంటి సినిమా ఇది అన్నారు. నిర్మాత డి.సురేశ్‌బాబు మాట్లాడుతూ అందరూ ప్రాణం పెట్టి చేసిన ఖరీదైన సినిమా ఇది. పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'మన సంస్కృతి, మన మూలాల్ని ఆవిష్కరిస్తూ, సనాతన ధర్మం గురించి గొప్ప సందేశమిస్తుంది చిత్రం. ప్రేక్షకులకు ఓ ప్రత్యేకమైన అనుభవాన్ని పంచేలా భారీ హంగులతో తెరకెక్కించాం' అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొంది.

రామ్ ముందు భారీ సవాల్



వరుస పరాజయాల అనంతరం ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కెరీర్‌లో అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. తన తదుపరి చిత్రానికి స్వయంగా కథను సిద్ధం చేసుకోవడంతో పాటు దర్శకత్వ బాధ్యతలు చేపట్టి, నిర్మాణంలో కూడా భాగస్వామ్యం కావాలని ఆయన నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఒకేసారి నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా వ్యవహరించడం రామ్ కెరీర్‌లోనే ఒక ప్రత్యేక మైలురాయిగా భావిస్తున్నారు. నిర్మాణ బాధ్యతలను ఆయన సోదరుడు కృష్ణ చైతన్య పర్యవేక్షిస్తున్నప్పటికీ, కాస్టింగ్, బడ్జెట్, షూటింగ్ షెడ్యూల్స్ వంటి కీలక అంశాల న్నింటినీ రామ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. కెరీర్‌లో కీలక దశలో ఉన్న రామ్‌పై ఈ సినిమాతో భారీ బాధ్యత పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. నటుడిగా పూర్తి స్థాయిలో నటనపై దృష్టి సారిస్తూనే, దర్శకుడిగా సినిమా మొత్తం బాధ్యతలు నిర్వహించడం అంత సులువు కాదని సినీ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు కథ కోసం రామ్ చాలాకాలంగా సమయం కేటాయించగా, ఇటీవలే షూటింగ్‌కు సంబంధించిన ప్రారంభ కార్యక్రమాలు కూడా మొదలైనట్లు సమాచారం. అంతేకాకుండా ఈ చిత్రంపై ఆయన భారీ స్థాయిలో పెట్టుబడులు కూడా పెడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నాన్–థియేట్రికల్ మార్కెట్ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ఇలాంటి సమయంలో సొంతంగా భారీ బడ్జెట్‌తో సినిమా నిర్మించడం ఒక పెద్ద రిస్క్‌గా ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే సినిమా విజయవంతమైతే భారీ లాభాలు దక్కే అవకాశాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు.

Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277